




RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :168 | మంగళవారం అక్టోబర్ 06, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5


## మరో అయిదు కూనల జననం..

### భారత్‌లో 60కి పెరిగిన చీతాల సంఖ్య



2లో..

- కునో పార్కులో చీతా KGP21 ఐదు కూనలకు జన్మనిచ్చింది.
- భారత్‌లో మొత్తం చీతాల సంఖ్య 60కి చేరింది.
- ఇందులో 41 చీతాలు భారత్‌లోనే జన్మించాయి.
- KGP21 భారత్‌లో పుట్టి కూనలకు జన్మనిచ్చిన మూడో చీతా.



2లో..

## బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి: రాహుల్

ప్రశ్నించే మహిళలను చూసి కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎందుకు భయపడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. మహిళలను అణచివేసే ధోరణి దిల్లీలో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. దిల్లీ పోలీసులు ఇటీవల మహిళలపై దాడులు, దురుసు ప్రవర్తనకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. బాధితులకు న్యాయం చేయాలని రాహుల్ డిమాండ్



2లో..

## పేపర్ రిపోర్ట్ ఆధారంగా సీఈసీపై ఆదేశాలివ్వలేం: సుప్రీంకోర్టు

'సర్' అంశంపై ఎన్నికల కమిషన్‌లో విభేదాలు ఏర్పడ్డాయంటూ వచ్చిన వార్తలపై రాజకీయ దుమారం చెలరేగింది. ఈ నేపథ్యంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

## సింగరేణిని కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తోంది: కవిత




2లో..

# ఏడాదిన్నరలోపు సర్వే పూర్తి..

## ప్రతి భూమికి ఫూవీ నంబర్.. భూదార్ పేరుతో పాస్ పుస్తకాలు



- ఏడాదిన్నరలో భూ సర్వే పూర్తి: మంత్రి పొంగులేటి.
- ప్రతి భూమికి ఎల్‌పీఎం నంబర్ కేటాయింపు.
- 'భూదార్' పేరుతో పాస్ పుస్తకాలు.
- భూ వివాదాలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం.
- గిరిజన, గిరిజనేతర భూ సమస్యలపై ప్రత్యేక కమిటీ.
- రాష్ట్రంలో 73 వేల గుడిసెలు గుర్తింపు.
- అర్హులకు రెండో విడతలో ఇళ్ల మంజూరు.
- దసరా నాటికి మరో 2 లక్షల ఇళ్ల పూర్తి లక్ష్యం.

ఆదిలాబాద్: రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో భూ సర్వేను చేపడుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో సమీక్షలు నిర్వహించినట్లు చెప్పారు.రెవెన్యూ, సర్వే, హౌసింగ్, రిజిస్ట్రేషన్ శాఖల పనితీరుపై సమీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సుమారు 120 ఏళ్ల క్రితం రాష్ట్రంలో భూ సర్వే జరిగిందని, ప్రస్తుతం మళ్లీ మూడు విడతల్లో భూ సర్వే

2లో

# అమెరికాలో సుప్రియ మృతిపై మంత్రి పొంగులేటి తీవ్ర విచారం

## అమెరికా రోడ్డు ప్రమాదంలో సుప్రియ మృతి.

- సుప్రియ మృతిపై మంత్రి పొంగులేటి విచారం.
- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.
- మృతదేహాన్ని త్వరగా భారత్‌కు తీసుకొచ్చేందుకు చర్యలు.
- సీఎం రేవంత్ దృష్టికి విషయం తీసుకెళ్లిన మంత్రి.
- కుటుంబాన్ని ఎంపీ రఘురాం రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు.
- భారత రాయబార కార్యాలయంతో ఎంపీ సంప్రదింపులు.



ఏదులాపురం: అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన దారం సుప్రియ (30) మృతి పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె మరణ వార్త గురించి తెలుసుకుని బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుప్రియ మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన చర్యలను వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

2లో..



## గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి: సీఎం చంద్రబాబు

- గత ప్రభుత్వ విధ్వంసంతో పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి: చంద్రబాబు.
- గోదావరి-కృష్ణా నదుల అనుసంధానమే లక్ష్యం.
- గోదావరి-కావేరి అనుసంధానంతో రాయలసీమకు నీటి సమస్య ఉండదని వెల్లడి.
- రెండేళ్లలో రూ.30 వేల కోట్లతో 90 లక్షల కుటుంబాలకు తాగునీరు.
- గోదావరి పుష్కరాలకంటే ముందే పోలవరం పూర్తి చేస్తామని హామీ.
- రాయలసీమ అభివృద్ధికి రెండేళ్లలో రూ.24 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడి.
- వివేకా హత్య కేసుపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్.
- ఉచిత ఇసుక ప్రజల హక్కు.. అక్రమాలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరిక.

మిగతాది 2లో

# AI ఇంటర్వ్యూలతో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి: లోకేశ్



మిగతాది 2లో

- 2029 నాటికి అన్ని పాఠశాలలు 4-స్టార్ స్థాయికి: లోకేశ్.
- కనీసం 1,000 స్కూళ్లు 5-స్టార్ స్థాయికి అభివృద్ధి.
- 7 వేల హైస్కూళ్లలో కంప్యూటర్, అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు.
- ఈ ఏడాది 5 లక్షల మందికి నైపుణ్య శిక్షణ.
- నిరుద్యోగ యువతను స్కిల్ పోర్టల్‌లోకి తీసుకురావాలి.

## సింగరేణి కార్మికులకు రూ.1,10,250 చొప్పున బోనస్: కిషన్‌రెడ్డి



మిగతాది 2లో

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 06, 2026

# సంపాదకీయం

## బాధాసర్పదష్టుల సాహితీ బంధువు

"ఆ కూలిన ఇంటిలో ఏడుస్తున్నదెవరు? ఆమెకేమైంది?" అని అడిగాడు ఉపాధ్యాయుడు అఘోరనాథుడు. అందుకు తరగతిలో ఒక 11 ఏళ్ళ బాలుడు సమాధానమిస్తూ, "ఆమె ఒక పేదరాలు. ఇళ్లలో పాచిపని చేస్తూ గుడ్డి భర్తను చూసుకునేది. నిన్న రాత్రి ఆ భర్త పోయాడు. ఒంటరిదైపోయింది. అందువల్ల కుమిలి కుమిలి ఏడుస్తూ ఉంది. వీరు గొప్పింటి వారిలాగా దుఃఖాన్ని బిగ్గరగా ప్రదర్శించరు మాస్టర్ ముషాయ్!" అంటూ వయస్సుకు మించిన అనుభవజ్ఞునిలా, దుఃఖ నిర్వచనం చేశాడు. అప్పుడు అఘోరనాథుడు మనస్సులో "దుఃఖపు భిన్న రూపాల్ని గమనించగలిగిన ఈ బుడతడు పెద్దవాడయ్యాక మానవ మనస్తత్వ పరిశీలనలో ప్రసిద్ధికెక్కుతాడు" అని అనుకున్నాడు. బెంగాలీ సాహిత్య వినీలాకాశంలో చల్లని పున్నమి చంద్రునిలా భాసిల్లి, బాధిత హృదయాల కన్నీటి గాథలను కరుణ రసాత్మకంగా చిత్రీకరించిన శరత్ చంద్ర ఛటర్జీయే ఆ బాలుడు. ఒక్క బెంగాలీలనే కాక అన్ని దేశ భాషల పాఠక జన హృదయాలను కదిలించి, ద్రవింపజేసి మహా రచయితగా నీరాజనాలందుకున్నాడు.శరత్ తన కథల్లో జీవితపు అనేక విషయాలతోపాటు నైతిక మాతృత్వం అనే ఉన్నత భావనకు హృద్యంగా జీవం పోశాడు. స్త్రీ జీవితం సార్థకం, పరిపూర్ణం అయ్యేది సొంత బిడ్డలను కని, మాతృత్వాన్ని అనుభవించడమని చాలామంది భావిస్తారు. ఎంతోమంది స్త్రీలు కూడా అలానే ఆలోచించే మనోధర్మానికి భిన్నంగా శరత్ తన రచనల్లో మాతృత్వం అనేది రక్తసంబంధానికి మాత్రమే పరిమితమైనది కాదు, ఎవరైతే పేగుబంధంలేని ఇతరుల పిల్లలపై కూడా మమత, ప్రేమ, అప్యాయతలను కురిపిస్తారో వారు నిజమైన మాతృత్వపు మధురిమలను ఆస్వాదిస్తారని చెబుతాడు. ఇలాంటి మాతృత్వం నుండి పెల్లుబికే మమకారం స్వార్థం నుండి జనించినది కాదు. దీని వెనుక మంచీచెడుల, న్యాయాన్యాయాల స్పృహ ఉంటుంది.ఒకోసారి మనుష్యుల మధ్య భావోద్వేగాలు చెలరేగి, వివేకాన్ని కోల్పోయి, పరుషంగా మాట్లాడడం, అనుచితంగా ప్రవర్తించడం జరుగుతుంది. అది కొన్ని సందర్భాలలో తీవ్ర పర్యవసానాలకు దారితీస్తుంది. శరత్ రాసిన 'బిందుగారబ్బాయి' కథలో పెద్ద కోడలు కొడుకును, చిన్న కోడలు తన సొంత బిడ్డగా ప్రేమిస్తుంది. ఆ పిల్లాడి పెంపకం విషయంలో కోడళ్ళు ఒకరినొకరు కోపంతో గట్టిగా వాదించుకొని, పంతాలకు-- పట్టింపులకుపోయి, వేర్వేరు కాపురాలు పెడతారు. ఆ తరువాత వారిద్దరూ పశ్చాత్తాపం చెందినప్పుడు, పెద్ద కోడలుతో ఆమె భర్త ఇలా అంటాడు: "క్షమించడం నీవు నేర్చుకొనకపోతే నీ పెద్దరికానికి విలువేముంది?" ఇతరులను క్షమించ గలిగేవారే నిజంగా పెద్దవారని శరత్ అభిప్రాయం.'శ్రీకాంత్' నవలను శరత్ ఆటో బయోగ్రఫీయని చాలామంది భావిస్తారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన సాహితీవేత్త రోమారోలా, ఆ నవల మొదటి భాగం చదివి ప్రపంచ సాహితీ అగ్రగణ్యుల్లో శరత్ ఒకరని, నోబెల్ బహుమతికి అర్హుడని ప్రకటించాడు. ఈ నవలలో అన్నదా దీదీ, రాజ్యలక్ష్మి, అభయ, కమలలత ప్రధాన స్త్రీ పాత్రలు. ఒక్కొక్కరిది ఒక విషాద కథ. హిందూ ధర్మ శాస్త్రాల ప్రకారం పతియే ప్రత్యక్ష దైవం. ఆ పతి దుష్టుడు, దుర్మార్గుడు, హంతకుడైనప్పటికీ అతని వెంట నడవాలి. ఈ నీతి సూత్రాన్ని మనోవాక్కాయకర్మగా నమ్మిన అన్నదా దీదీ, హంతకుడై పారిపోయి, తిరిగి పాములుపట్టే వాని వేషంలో వచ్చిన భర్త వెంట వెళ్ళిపోతుంది. ఎవడితోనో లేచిపోయిందనే అపవాదుతో సమా జానికి దూరంగా వెలివేయబడుతుంది. అష్టకష్టాలు అనుభవిస్తుంది. భర్త పాము కాటుకు బలై మరణించిన తరువాత ఎవరికి కనిపించకుండా పోతుంది. ఇక్కడ శరత్, ఒకవైపు మత శాస్త్రాలు బోధించే స్త్రీ పాతివ్రత్యానికి (జష్ట్రుఖ్ఖ్ఖ) ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే సమాజంలో స్త్రీత్వం (ఎశీఖ్ఖఅష్ట్రశీశీఎ) విలువను గుర్తించడం లేదని విచారిస్తాడు. మరో పాత్ర అభయను అగ్నిసాక్షిగా వివాహమాడిన భర్త ఆమె మానాన వదలివేసి ఉద్యోగానికై బర్మా వెళ్ళిపోతాడు. ఆమె అదే గ్రామానికి చెందిన రోహిణీ బాబును తోడు తీసుకొని భర్తను వెతుక్కుంటూ బర్మా వెళుతుంది. అప్పటికే ఆ భర్త బర్మా స్త్రీని పెళ్లిచేసుకొని ఉంటాడు. అలా అభయ రావడాన్ని సహించలేని భర్త ఆమెను చాలా హింసిస్తాడు. భరించలేక అభయ తిరిగి రోహిణీబాబు వద్దకు వచ్చి ఉంటుంది. అది చూసి దిగ్భ్రాంతికి గురైన శ్రీకాంతబాబుతో అభయ "నేను కేవలం భార్యను అయినంత మాత్రాన ఆయన అనుమతి లేకుండా ఇంత సుదూరం రావడానికి సాహసించాను. వచ్చి ఆయన ఆనందానికి భంగం కలిగించాను. స్త్రీలలో ఇంతటి సాహసాన్ని ఏ పురుషుడు సహించలేడు. అందుకు శిక్ష ఇది" అని, కుడిభుజంపై పైట కొంగును తొలగించి చూపుతుంది. కొరడాతో కొట్టిన దెబ్బకు లోతుగా చీరుకుపోయి ఉంటుంది. "ఇలాంటి దెబ్బలు నీకు చూపలేని చోట్ల చాలా ఉన్నాయి. నా భర్త అతని బర్మా భార్యతో సుఖంగా జీవించుగాక! అందుకు నాకు అభ్యంతరం లేదు. అయితే నిన్ను ఒక విషయాన్ని అడగాలనుకుంటున్నాను. ఒక భర్త కొరడా బలంతో భార్యకుగల అన్ని హక్కులను కాలదన్ని, చీకటి రాత్రిలో ఆమెను ఒంటరిగా ఇంట్లోనుండి బయటకు గెంటివేస్తే, వేద మంత్రాల శక్తి వల్ల మాత్రమే ఆమె తన బాధ్యతలకు, విధులకు కట్టుబడి ఉండాలా?....ఈ అర్థం, పర్థం లేని మంత్రాలు ఉచ్చరించిన వెంటనే గాలిలో కలిసిపోయాయి. అసత్యాలుగా మారిపోయాయి. అయితే అవే పెళ్ళి ప్రమాణాలు నాకు సంకెళ్ళుగా మారాయి. వాటి బరువు అంతా నామీద మోపబడింది. ఎందుకు? నేను స్త్రీ కావడం వల్లనేకదా!... అలాంటి ఘోర నేరాన్ని చేసిన భర్తను సహించి, ఒక జీవచ్ఛవంలా పడి ఉండడమే భార్య అంతిమ ఆశయమా?...." ఇలా ఈ అభయ పాత్ర ద్వారా శరత్ దుష్టులైన భర్తల దూషణలకు, అవమానాలకు, తిరస్కారాలకు, హింసకు గురైన భార్యల తరఫున ప్రశ్నల కొడవళ్ళను సంధిస్తాడు. ఇక ఈ నవలలోని మిగతా స్త్రీ పాత్రలైన రాజ్యలక్ష్మి, కమలలత కూడా విధివంచితులే. వీరి పట్ల ఇంతటి కాఠిన్యాన్ని ప్రదర్శించిన సమాజ ఆలోచనలలో మార్పును కాంక్షిస్తాడు శరత్.

శరత్ రాజకీయ వైఖరి ఎల్లప్పుడూ గాంధీ మార్గానికి భిన్నంగా రాజీలేని విప్లవ పోరాట పంథాకు అనుకూలంగా ఉండేది. ప్రముఖ సాహిత్యవేత్తగానేగాక స్వాతంత్రోద్యమంలో పోషించిన క్రియాశీల పాత్ర వలన విద్యార్థులకు, విప్లవకారులకు ఆయన ఎంతో అభిమాన పాత్రుడయ్యాడు.

ఆయన్ను కలుసుకోవడానికి ఎక్కడెక్కడినుండో వచ్చేవారు. వీరందరితోనున్న పరిచయం వల్లనూ, వివిధ దేశాల విప్లవ పోరాటాల చరిత్రను నిశితంగా అధ్యయనం చేయడం వల్లనూ రాజీలేని విప్లవ పోరాట పంథా తాత్విక అవగాహనను అయన పథేర్ దబీ (భారతి) నవలలో సవ్యసాచి లాంటి అద్భుత పాత్ర ద్వారా ఆవిష్కరించగలిగాడు. ఈ నవల సృష్టించిన సంచలనానికి బెంబేలెత్తిన నాటి బ్రిటీష్ వలస ప్రభుత్వం దాన్ని నిషేధించింది.

శరత్ అభిప్రాయం ప్రకారం జీవితంలో చివరి ప్రశ్న అంటూ ఏదీ ఉండదు. ఒక ప్రశ్నకు సమాధానం దొరికినప్పుడు, మరొక కొత్త ప్రశ్న లేదా ప్రశ్నలు తలెత్తుతాయి. వాటికి సమాధానాలు వెతకాలి. ఇలా జరుగుతూనే ఉంటుంది. నిరంతరం మారుతున్న ప్రపంచపు వాస్తవిక నియమమిది. శరత్ జీవితపు చరమాకంలో రాసిన 'శేష ప్రశ్న' నవలలో ప్రధాన పాత్ర కమల ఫ్యూఢల్ ఆచారాలకు, సంప్రదాయాలు, కట్టుబాట్లకు తలవంచదు. వాటిని తర్కబద్ధంగా ఎదిరిస్తుంది. స్త్రీల వివాహానికి సంబంధించి ఆమె ఇలా అంటుంది:

ఎడిటర్ చైతన్య

## ఏడాదిన్నరలోపు సర్వే పూర్తి..

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం మొదటి విడత సర్వే కొనసాగుతోందన్నారు.

భూ సర్వే కీలకమైన అంశమని, ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రభుత్వం సర్వేను చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు. ఏడాదిన్నరలోపు భూ సర్వేను పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. సర్వే అనంతరం ప్రతి భూమికి ఎల్‌పీఎం నంబర్ కేటాయించి, 'భూదార్' పేరుతో పాస్ పుస్తకాలు అందించే ప్రక్రియ చేపడతామని చెప్పారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనులు, గిరిజనేతరులకు సంబంధించిన భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు.భూ వివాదాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను మందలించినట్లు తెలిపారు.

### రెండో విడతలో ఇళ్లు

రాష్ట్రంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలపై నిర్వహించిన పరిశీలనలో సుమారు 73 వేల ఇళ్లు/గుడిసెలు ఉన్నట్లు గుర్తించామని మంత్రి తెలిపారు. వీటిలో అర్హులైన వారికి రెండో విడతలో ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని, రాష్ట్రంలో ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇళ్లను అందించినట్లు మంత్రి వెల్లడించారు.రాబోయే దసరా నాటికి మరో 2 లక్షల ఇళ్లను పూర్తి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరో రెండు విడతల్లో ఇళ్లను మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ప్రొద్దుటూరు: గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసి జలహారతి ఇచ్చే బాధ్యత తమదని ఏపీ సీఎం చంద్రబాబు (జష్ట్రుఅఎతీఖ్ఖఎబ) అన్నారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తిచేస్తామని.. ప్రధాని మోదీతో ఆ ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో 'జల జీవన్ మిషన్ 2.0- అమరజీవి జలధార' పథకానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ మాట్లాడారు.

గోదావరి-కావేరి అనుసంధానమైతే రాయలసీమకు నీటి సమస్య ఉండదు

"గోదావరి-కావేరి నదుల అనుసంధానం నా కోరిక. కరవు పరిస్థితుల్లో 200 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి. గోదావరి-కావేరి అనుసంధానమైతే రాయలసీమకు నీటి సమస్య ఉండదు. రానున్న రెండేళ్లలో రూ.30వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు తాగునీరు ఇస్తాం. గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి. వైకాపా హయాంలో రోడ్లు గుంతలమయం అయ్యాయి. పాలనలో పవన్‌కల్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారు. కరవు పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు ప్రణాళికలు రచించాం. రాయలసీమ దశ, దిశ మార్చిన ప్రభుత్వం ఎన్డీయే. ఈ ప్రాంతానికి రెండేళ్లలో రూ.24వేల కోట్లు ఖర్చు చేశాం. వైకాపా హయాంలో రాయలసీమకు కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

### అంతిమ లబ్ధిదారుడు ఎవరో తెలిసిపోయింది

వివేకా హత్య కేసులో వాస్తవాలు బయటకు వచ్చాయి. అంతిమ లబ్ధిదారుడు ఎవరో తెలిసిపోయింది. వివేకా హత్యపై జగన్ సమాధానం చెప్పాలి. మద్యం కుంభకోణంలోనూ అన్ని వేళ్లూ ఆయన వైపే చూపిస్తున్నాయి. వైకాపా హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలపై జగన్ సమాధానం చెప్పాలి. ఉచిత ఇసుక ప్రజల హక్కు.. అక్రమాలు జరిగితే ఎవరినీ వదిలిపెట్టం" అని చంద్రబాబు హెచ్చరించారు.

### కేంద్రం సహకారంతో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి: పవన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పథకాన్ని మళ్లీ పొడిగించుకున్నామని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. ఆగిపోయిన కార్యక్రమాన్ని కేంద్ర పెద్దలను సంప్రదించి మళ్లీ పనులు చేసుకుంటున్నామని చెప్పారు. వైకాపా హయాంలో రూ.2700 కోట్లే ఖర్చు చేసి ఏ ప్రాజెక్టూ పూర్తిచేయలేదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. నీటి కొరత లేని ఉమ్మడి గోదావరిలోనూ రూ.6వేలకోట్లతో జేజేఎం పనులు చేపడతున్నామని వివరించారు. తాగునీటి పథకాల్లో ఫిల్టర్ బెడ్ నిర్వహణ చాలా కీలకమన్నారు. వైకాపా హయాంలో నీటి నిర్వహణ సక్రమంగా జరగక చాలా ఫిల్టర్ బెడ్‌లు దెబ్బతిన్నాయని పవన్ చెప్పారు.

## AI ఇంటర్వ్యూలతో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి: లోకేశ్

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. 2029నాటికి అన్ని పాఠశాలలను 4-స్టార్ స్థాయికి తీసుకెళ్లాలని చెప్పారు. కనీసం వెయ్యి స్కూళ్లను 5-స్టార్ స్థాయిలో అభివృద్ధి చేయాలన్నారు. ఈ ఏడాది జీరో స్టార్ పాఠశాలలను వన్ స్టార్‌కు అప్‌గ్రేడ్ చేయాలని, ఏడాదిలోగా వన్ స్టార్ పాఠశాలలను 2 స్టార్‌కు చేర్చాలని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై మంత్రి లోకేశ్ సోమవారం సమీక్ష నిర్వహించారు.

"ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 లీప్ స్కూళ్ల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి. మౌలిక సదుపాయాల పురోగతికి డీఈవోలు, ఎంఈవోలు, సీఆర్‌పీలకు బాధ్యతలు అప్పగించాలి. రాష్ట్రంలోని 7 వేల హైస్కూళ్లలో పూర్తిస్థాయి కంప్యూటర్ ల్యాబ్‌లు, అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుపై దృష్టి పెట్టాలి. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా ఈ ఏడాది 5 లక్షల మందికి శిక్షణ అందించేలా చర్యలు చేపట్టాలి" అని మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్, నేషనల్ అప్రెంటిస్‌షిప్ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని యువతకు సూచించారు.

రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగ యువతీయువకుడిని స్కిల్ పోర్టల్‌లోకి తీసుకురావాలని లోకేశ్ ఆదేశించారు. ఏఐ ఆధారిత ఇంటర్వ్యూల ద్వారా వారి నైపుణ్యాలను గుర్తించి ఉద్యోగ అవకాశాలకు అనుసంధానం చేయాలని సూచించారు. సీడాప్, ఓంక్యాప్ ద్వారా జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ ఇప్పించి అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

## సింగరేణిని కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తోంది: కవిత



మొదటిపేజీ తరువాయి

రెడ్‌హిల్స్: కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో కారుణ్య నియామకాలను క్రమంగా తగ్గిస్తూ సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ (టీఆర్ఎస్) కల్వకుంట్ల కవిత ఆరోపించారు. డిపెండెంట్ ఉద్యోగాలు ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదని కార్మికుల హక్కు అని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో లక్డీకాపూల్ లోని సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. ఈ సందర్భంగా కవిత హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సింగరేణి భవన్ ముందు బైఠాయించారు. నినాదాలతో హోరెత్తించారు. సింగరేణి సీఎండీ వచ్చి తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చే వరకు కదిలే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. దీంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

కవిత మాట్లాడుతూ.. సింగరేణిలో మెడికల్ బోర్డు ద్వారా అనర్హులుగా (అన్‌ఫిట్) మారిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. డిపెండెంట్ ఉద్యోగాల శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. సీఎండీ అందుబాటులో లేకపోవడంతో జీఎం గురుప్రసాద్, డీజీఎం భాస్కర్ వచ్చి నిరసనకారులతో మాట్లాడారు. న్యాయమైన హక్కులను యాజమాన్యం దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. స్పందించిన కవిత రెండు నెలల గడువు ఇస్తున్నామని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమం మరింత ఉద్ధృతం చెస్తామన్నారు.

## మరో అయిదు కూనల జననం.. భారత్‌లో 60కి పెరిగిన చీతాల సంఖ్య

మొదటిపేజీ తరువాయి

భారత్ చేపట్టిన 'ప్రాజెక్ట్ చీతా'లో మరో ముందడుగు. మన దేశంలోనే జన్మించిన 32 నెలల చీతా . మధ్యప్రదేశ్‌లోని కునో జాతీయ పార్కులో అయిదు కూనలకు జన్మనిచ్చింది. కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ఈ విషయాన్ని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దీంతో దేశంలో మొత్తం చీతాల సంఖ్య 60కు చేరినట్లు తెలిపారు. ఇందులో 41 చీతాలు భారత్‌లోనే జన్మించాయని చెప్పారు.

"భారత్‌లోనే పుట్టి.. కూనలకు జన్మనిచ్చిన చీతాల్లో ముఖి, కేజీపీ12 తర్వాత కేజీపీ21 మూడోది. ఈ అయిదు కూనల తండ్రి ఆఫ్రికాలోని బోట్స్‌వానాకు చెందిన మగ చీతా. దీంతో భారత్‌లోనూ బోట్స్‌వానా వంశక్రమం మొదలైంది. ప్రాజెక్టు చీతా (ఖ్రాతీశీయవష్ జష్ట్రవష్ఝష్ట్ర)లో భాగమైన వెటర్నరీ వైద్యులు, క్షేత్రస్థాయి సిబ్బంది, నిర్వాహకులకు అభినందనలు" అని భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు. తొలిసారి 2022 సెప్టెంబరు 17న నమీబియా నుంచి తెచ్చిన ఎనిమిది చీతాలను ప్రధాని మోదీ.. కునో నేషనల్ పార్కులో వదిలారు.

## బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి: రాహుల్

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ఇటీవల జర్నలిస్టులు షహీన్ ఖాన్, నఫీసా ఖాన్‌లతో జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియోను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. పోలీసులు దురుసుగా ప్రవర్తించారని జర్నలిస్టులు తనతో చెప్పి ఆవేదన వ్యక్తం చేశారని రాహుల్ తెలిపారు. కెమెరాలు లాక్కోవడంతో పాటు వారిని ఈడ్చుకెళ్లడం ఏంటని ప్రశ్నించారు. వారి ఫిర్యాదుపై కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని పేర్కొన్నారు.

"మహిళలు ఫిర్యాదు చేసేందుకు వెళ్తే.. పోలీస్‌స్టేషన్‌లోనే ఇలాంటి ఘటనలు జరగడం దారుణం. రక్షించాల్సిన వారే వారికి ప్రమాదంగా మారుతున్నారు. సాకేత్ పోలీస్‌స్టేషన్‌లోని సీసీటీవీ దృశ్యాలను బహిర్గతం చేయాలి. బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి" అని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద.. కేంద్ర ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఇటీవల పెద్దఎత్తున ఆందోళనలు జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మహిళా నిరసనకారులు, జర్నలిస్టులపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## పేపర్ రిపోర్ట్ ఆధారంగా సీఈసీపై ఆదేశాలివ్వలేం: సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

ఒక వార్తాపత్రిక కథనం ఆధారంగా ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై ఉత్తర్వులు జారీ చేయలేమని పేర్కొంది. మిగిలిన అధికారులకు రాజ్యాంగబద్ధంగా కేటాయించిన అధికారాలను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వినియోగించుకోవచ్చా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తామంది. అంతకంటే ముందు ఈ వార్తలపై ఎన్నికల సంఘం స్పందనను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది. ఇందులో భాగంగా ఎన్నికల కమిషన్‌కు నోటీసులు జారీ చేసింది. ఓట్ల తొలగింపు నిర్ణయాలను సీఈసీ ఏకపక్షంగా తీసుకున్నారని నిరూపిస్తే.. తదుపరి చర్యలకు ఆదేశిస్తామని పేర్కొంది.

ఈ అంశంపై దాఖలైన ఇతర పిటిషన్లను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణకు స్వీకరించింది. అందులో 2025 జూన్ నుంచి ఇప్పటిదాకా సర్‌లో భాగంగా... పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తొలగించిన 13 కోట్లకు పైగా ఓట్లపై సిట్ ద్వారా విచారణ జరపాలని పిటిషనర్లు విజ్ఞప్తి చేశారు. సీఈసీ నిర్ణయాలను రద్దు చేయాలని కోరారు.

క్రిమినల్స్ గుండెల్లో భయం పుట్టించాలి: అత్యాచార ఘటనలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

సర్ ప్రక్రియలో భాగంగా ఓట్ల తొలగింపు, చేర్పులపై గత 10 నెలల్లో 14 సార్లు ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సంధూ, జోషి అభ్యంతరాలు వ్యక్తంచేశారని ఇటీవల జాతీయ మీడియాలో కథనం వెలువడింది. దీంతో సీఈసీ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు, విద్యార్థి నేతలు, సామాజిక కార్యకర్తలు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది.

ఫారం 6లో మార్పులపై..

కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం (ఈసీ) ఉపయోగించే ఫారం 6లో మార్పులను తాము ఆమోదించలేదని సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. 2025లో ఈ ఫారంలో ప్రవేశపెట్టిన అనుబంధ పత్రంపై చెలరేగిన వివాదం నేపథ్యంలో కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే సెప్టెంబర్ 28న విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎన్నికల సంఘం ఈ వివాదంపై స్పందిస్తూ ఫారం 6కు జతచేసిన ప్రకటనను సుప్రీంకోర్టు సమర్థించినట్లు తెలపడం గమనార్హం.

### అమెరికాలో సుప్రియ మృతిపై మంత్రి

## పొంగులేటి తీవ్ర విచారం

మొదటిపేజీ తరువాయి

ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి సూచన మేరకు ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సోమవారం సింహాద్రినగర్‌లోని సుప్రియ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారికి ధైర్యం చెప్పారు.

ఫోన్‌లో ఓదార్చిన ఎంపీ రఘురాం రెడ్డి

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి ఫోన్ చేసి మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడించగా.. బాధిత కుటుంబాన్ని ఎంపీ ఓదార్చారు. అలాగే, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, అమెరికాలోని భారత రాయబార కార్యాలయ ఉన్నతాధికారులను సంప్రదించానని, వీలైనంత త్వరగా మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు రఘురాం రెడ్డి తెలిపారు.

## సింగరేణి కార్మికులకు రూ.1,10,250 చొప్పున బోనస్: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: దసరా, దీపావళి పండగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి (ఖఅంష్ట్రుఅ =వఎఎఎ) తెలిపారు. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని 'ఎక్స్' వేదికగా కొనియాడారు. సింగరేణి అనేది బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదని.. తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారమన్నారు. లక్షలాది కుటుంబాలకు జీవనాధారమని కొనియాడారు.

"రాష్ట్ర, దేశ అభివృద్ధిలో సింగరేణి కీలక భాగస్వామి. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, భవిష్యత్తు కోసం సింగరేణి యాజమాన్యం పనిచేయాలి. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. దేశ ప్రగతిలో, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి మరింత కీలకపాత్ర పోషించాలి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ సంస్థకు ఇవ్వాల్సిన రూ.60 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలి. కార్మికులకు, ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులకు దసరా, దీపావళి పండగల సందర్భంగా హృదయపూర్వక శు

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 06, 2026

# రెండున్నర సంవత్సరాల్లోనే సీఎం గా రేవంత్ చేసిన అవినీతి అరాచకాలు

**బీ ఆర్ ఎస్ ఎల్పీ విప్ కె .పి .వివేకానంద**

**హైదరాబాద్ అక్టోబర్ 5 జన తెలంగాణ**

..రెండున్నర సంవత్సరాల్లోనే సీఎం గా రేవంత్ చేసిన అవినీతి అరాచకాలు ఒక్కొక్కటిగా బయటకొడుతున్నాయనీ ఆరోపించారు

...సీఎం గా మూడో సంవత్సరం పూర్తి చేసుకుంటున్న రేవంత్ రెడ్డి దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుందా మనుకుంటున్నారు

..మళ్ళీ సీఎం అయ్యేది లేదని పదవిలో ఉన్నపుడే దండుకోవాలన్నది రేవంత్ సిద్ధాంతం అని పేర్కొన్నారు

..అన్న దమ్ములు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తూ అంతులేని సంపాదన

..రెండేళ్ల క్రితం నష్టాల్లో ఉన్న మెడికవర్ ఆస్పత్రి 13200 కోట్ల రూపాయల లాభం ఎట్లా ఆర్జించిందనీ ధ్వజమెత్తారు

...సీఎం చిల్లర సభలు పెట్టుకోవడం కాదు ..తన మీద వచ్చిన అవినీతి ఆరోపణల పై సమాధానం చెప్పాల్సిందనీ అన్నారు

..బీ ఆర్ ఎస్ రేవంత్ అవినీతి అక్రమాలను వదిలిపెట్టదు

..పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగిన చందంగా రేవంత్ తన అవినీతిని ఎవరూ చూడటం లేదనుకుంటున్నారనీ

..అన్నీ నోట్ చేస్తున్నాం

..తప్పు చేసిన పిల్లి అడ్డంగా దొరికిపోయింది

..సీఎం ఆయన కుటుంబ సభ్యుల విచ్చలవిడి సంపాదన అధికార దుర్వినియోగం కిందకే వస్తుందనీ ఆరోపించారు

..సీఎం అవినీతి పై రాష్ట్రపతి తక్షణమే జోక్యం చేసుకోవాలి

..ముఖ్యమంత్రిని తక్షణమే బర్తరఫ్ చేయాలి

..సీఎం కొరియా వెళ్లొచ్చి భార్య పేరు మీద ఐదు హ్యుందాయ్ కార్ల షో రూమ్ లు పెట్టుకున్నారనీ

..కొరియా వెళ్ళింది మూసి ప్రక్షాళన కోసం కాదు సొంత ఆస్తులను పెంచుకోవడం కోసం అని ఇపుడు తెలిసిందనీ

..రాహుల్ గాంధీ రాజ్యాంగం బుక్కు పట్టుకుని తక్షణమే తెలంగాణ రావాలనీ డిమాండ్ చేశారు

..రాహుల్ గాంధి రేవంత్ అవినీతికి సమాధానం చెప్పాలి




..ఇంటర్నేషనల్ స్కూళ్ళు పెట్టడానికి రేవంత్ బిడ్డకు అన్ని వేల కోట్ల రూపాయలు ఎక్కడ్నుంచి వచ్చాయి ?

..మా ప్రతినిధి క్రిశాంక్ అన్ని ఆధారాలతోనే మాట్లాడారు

..భాద్యత గల బీ ఆర్ ఎస్ ఎల్పీ విప్ గా అడుగుతున్నా

..సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు

..రేవంత్ అవినీతి చిట్టా రాసి రాసి మా చేతులు నొస్తున్నాయి

..రేవంత్ కుంభకోణాల చిట్టాతో బుక్కులకు బుక్కులు నిండిపోతున్నాయి

..కుటుంబం చేత ,కుటుంబం యొక్క ,కుటుంబం కోసం అన్నట్టు రేవంత్ పాలన నడుస్తోందనీ

..సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి రాజ్యాంగేతర శక్తిలా మారి కొడంగల్ లో అధికారులను శాసిస్తున్నారు

..ప్రభుత్వ కార్యక్రమాలు ,ప్రారంభోత్సవాల్లో పాల్గొంటున్నారనీ మండిపడ్డారు

..పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను రేవంత్ తోలు బొమ్మ లా ఆడిస్తున్నాడనీ

...హై కమాండ్ నుంచి హైదరాబాద్ దాకా కాంగ్రెస్ పార్టీని రేవంత్ డమ్మీ చేశారు

...మేము ప్రశ్నిస్తుంటే కేసులు పెడుతున్నారనీ

..సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ కు సీఎం అనుకుంటున్నారు

...రేవంత్ రాజ్యాంగం ప్రకారం చేసిన పదవీ ప్రమాణాన్ని ఉల్లంఘిస్తున్నారనీ విమర్శించారు

...పక్షపాతం వైఖరి తో పాలించనని ప్రమాణం చేసి పూర్తి పక్షపాతం తో పాలన చేస్తున్నారు

..రాగద్వేషాలు లేని పాలన చేస్తానని ప్రమాణం చేసి రేవంత్ యథేచ్ఛగా రాజ్యాంగాన్ని పాలిస్తున్నారనీ

...రేవంత్ కు రాగాలు పెరిగాయి ,ద్వేషాలు పెరిగాయి

...రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి రెస్టారెంట్ యాజమానులను బెదిరించి ఆస్తులను సొంతం చేసుకుంటున్నాడనీ ఆరోపించారు

...తమ్ముడి షెల్ కంపెనీకి 200 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఏడు కోట్ల రూపాయలకే ఎలా కేటాయిస్తారు ?

..మరో తమ్ముడి స్వచ్ బయో కంపెనీ కి వెయ్యి కోట్ల ప్రభుత్వ ధనాన్ని రేవంత్ దోషి పెట్టారు

..బీ ఆర్ ఎస్ లేవనెత్తిన అవినీతి ఆరోపణలపై రేవంత్ రెడ్డి 24 గంటల్లో సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు

..రేవంత్ సమాధానం చెప్పకపోతే బీ ఆర్ ఎస్ ప్రత్యక్ష పోరాటానికి దిగుతుంది

...ఎవని పాలయ్యేరో తెలంగాణ అనే పాటకు సరైన అర్థం వచ్చేలా రేవంత్ పాలిస్తున్నారనీ

..రేవంత్ రూపం లో శనిని నెత్తిన పెట్టుకున్నామని అన్ని వర్గాల ప్రజలు అనుకుంటున్నారు

..రేవంత్ కుటుంబ సభ్యులు పుట్ట గొడుగుల్లా కంపెనీలు తెరచి ప్రభుత్వ సొమ్ము కొల్లగొడుతున్నారనీ అన్నారు

...రేవంత్ ను సీఎం పదవి నుంచి బర్తరఫ్ అయినా చేయాలి లేదంటే కాంగ్రెస్ హై కమాండ్ ఆయన్ను పదవి నుంచైనా తప్పించాలనీ చెప్పారు

# మెదక్ జిల్లాలో టీజీఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి. పాటిల్ ఆకస్మిక పర్యటన

**విద్యుత్ సరఫరా, వ్యవసాయ విద్యుత్ సేవలు, సబ్‌స్టేషన్ల పనితీరుపై ప్రత్యక్ష సమీక్ష**

**రైతులతో ముఖాముఖి --**

**సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు**

**హైదరాబాద్, అక్టోబర్ 5: జన తెలంగాణ**

టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ డ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ సోమవారం మెదక్ జిల్లాలో ఆకస్మికంగా పర్యటించి విద్యుత్ సరఫరా వ్యవస్థ, వ్యవసాయ విద్యుత్ సేవలు, సబ్‌స్టేషన్ల పనితీరు రైతుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

పర్యటనలో భాగంగా ముందుగా కౌడిపల్లి 132/33 కేవీ సబ్‌స్టేషన్ ను సందర్శించిన సిఎండి గారు సబ్‌స్టేషన్‌లోని వోల్టేజ్ స్థాయిలు, లోడ్లు, విద్యుత్ సరఫరా పరిస్థితులను సమీక్షించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థ పనితీరు, వినియోగదారులకు అందుతున్న సేవలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.

అనంతరం కొల్చారం మండలంలోని అంశాన్‌పల్లి గ్రామం లో రైతులతో సమావేశమై వ్యవసాయ విద్యుత్ సరఫరా, లో-వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం, సాగునీటి అవసరాలు మరియు క్షేత్రస్థాయి పరిస్థితులపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతులు ప్రస్తావించిన సమస్యలను శ్రద్ధగా విని వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను



ఆదేశించారు.

ఈ సందర్భంగా వాసారం తండా సర్పంచ్ అంశాన్‌పల్లి సర్పంచ్ లతో సమావేశమైన సిఎండి గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల అవసరాలు విద్యుత్ సరఫరా మెరుగుదలపై చర్చించారు.

తదుపరి కొల్చారం గ్రామంలో 11 కేవీ ఫీడర్ల పనితీరు ను పరిశీలించిన సిఎండి గారు, ముఖ్యంగా కొల్చారం ఎల్‌వై (ఈ) ఫీడర్ పరిధిలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని అవసరమైన మరమ్మతు మరియు నిర్వహణ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

అనంతరం మణిపూర్ 220/132/33 కేవీ ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ ను సందర్శించి పీఎస్-1లోని ఓఎల్‌టీసీ (ూఅ ూశ్ఘీఎ ఝుజూ జష్ట్రుఅస్త్రవతీ) సంబంధిత సమస్యపై ట్రాన్స్‌కో అధికారులతో సమీక్ష నిర్వహించారు. 160 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పనితీరు, లోడ్ నిర్వహణ, విద్యుత్ సరఫరా విశ్వసనీయత అంశాలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తదుపరి యూసఫ్‌పేట్ ప్రాంతంలోని వరి పొలాలను సందర్శించిన సిఎండి గారు వ్యవసాయ విద్యుత్ సరఫరా పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకొని, వ్యవసాయ రంగానికి ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా సిఎండి గారు మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించడం ద్వారా వినియోగదారుల సంతృప్తి పెరుగుతుందని అన్నారు. విద్యుత్ అంతరాయాలను తగ్గించడం, లో-వోల్టేజ్ సమస్యలను పరిష్కరించడం మరియు వ్యవసాయ రంగానికి మెరుగైన సేవలు అందించడం కోసం అధికారులు నిరంతరం కృషి చేయాలని సూచించారు.

ఈ పర్యటనలో సీఈ (రూరల్ జోన్) బాలస్వామి, ఎస్ఈ నారాయణ నాయక్, డీఈ/ఓపీ మెదక్ ఎం. రామేశ్వర్ స్వామి, ఇతర డీఈలు, ఏడీఈలు, ఏఈలు ఓఅండ్ఎం సిబ్బంది పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి (కాకా) గారి 97 వ జయంతి ఉత్సవాలు

**రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) గారి 97 వ జయంతి ఉత్సవాలు**

**హైదరాబాద్ అక్టోబర్ 5 జన తెలంగాణ**

పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్ వెంకట్ స్వామి, ఎమ్మెల్యే వినోద్ కుమార్ , ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి , మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ వంశీ కృష్ణ , ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య, అంజన్ కుమార్ యాదవ్, సాంస్కృతిక శాఖ సెక్రెటరీ వాణి ప్రసాద్ , ఇతర ముఖ్య నేతలు

మంత్రి పొన్నం ప్రభాకర్

కాకా వెంకటస్వామి గారి జయంతి సందర్భంగా ఘన నివాళు లు అర్పిస్తున్న అని తెలిపారు పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కాకా వెంకటస్వామి జీవితాంతం కృషి చేశారనీ కాకా వెంకటస్వామి తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ప్రజానాయకులు అని పేర్కొన్నారు అణగారిన వర్గాల హక్కుల కోసం పార్లమెంట్ వేదికగా బలంగా గళం వినిపించిన నాయకుడు కాకా వెంకటస్వామి అని రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో ఆత్మీయ సంబంధాలు కొనసాగించిన మహోన్నత వ్యక్తిత్వంకాకా వెంకటస్వామి గారి సేవలు, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని గుర్తు చేశారు విద్య ద్వారా పేద, బడుగు వర్గాల పిల్లల జీవితాల్లో మార్పు తీసుకురావాలన్నది కాకా వెంకటస్వామి గారి ప్రధాన ఆశయంకాకా వెంకటస్వామి చూపిన సామాజిక న్యాయం, అభివృద్ధి మార్గంలో ముందుకు



సాగాలనీ సూచించారు ఆయన ఆశయాలను కొనసాగించడమే కాకా వెంకటస్వామి గారికి మనం అందించే నిజమైన నివాళి కాకా వెంకట్ స్వామి ఎవరైనా ఆయనను కలిసినప్పుడు, వారి స్థాయి, వారి రాజకీయ పక్షం, వారి నేపథ్యం చూడకుండా ఎంతో ఆప్యాయంగా పలకరించడం, గౌరవించడం ఆయన వ్యక్తిత్వంలోని గొప్ప లక్షణం. అని పేర్కొన్నారు తన కొడుకు వ్యక్తిత్వాన్ని, తన కుటుంబ విలువలను ఎంతో గొప్పగా తీర్చిదిద్దిన వ్యక్తి వెంకట స్వామిఈరోజు ఆయన మన మధ్య లేకపోయినా, ఆయన ఆలోచనలు, ఆయన ఆశయాలు, ఆయన చేసిన సేవలు మన మధ్యే ఉన్నాయనీ తెలిపారు ముఖ్యంగా ఆయన కుటుంబ సభ్యుల్లో, ఆయనతో కలిసి పనిచేసిన వారిలో, ఆయనను అభిమానించిన ప్రతి ఒక్కరిలో ఆయన జ్ఞాపకాలు సజీవంగా ఉన్నాయి.కాకా గారి ఆలోచన మన ప్రాంతం అభివృద్ధి చెందాలి.మన ప్రజల జీవితాల్లో మార్పు రావాలి.మన పిల్లలకు మంచి విద్య అందాలి.విద్య ద్వారా సమాజం ముందుకు వెళ్లాలనీ పేర్కొన్నారు ఈ ఆలోచనలే ఆయనకు నిజమైన నివాళి.ఆయన చూపించిన మార్గంలో మనం ముందుకు సాగుతూ, ఆయన ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయడం ద్వారానే ఆయనకు మనం నిజమైన గౌరవం ఇవ్వగలం. అని ఈరోజు రాజకీయాల్లో ఎవరెక్కడ ఉన్నా, ఏ స్థాయిలో ఉన్నా, కాకా గారి సేవలను, ఆయన మంచితనాన్ని, ఆయన ఆలోచనలను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందనీ తెలిపారు కాకా గారి కుటుంబంతో నాకు ఉన్న అనుబంధం కూడా ఎంతో ప్రత్యేకమైనది. ఆయనను నేను అంబఱ లో ఉన్నప్పటి నుండి ఆయనతో అవినవ భవ సంబంధం ఉందన్నారు కరీంనగర్ జిల్లాల్లో కాకా వెంకట్ స్వామి గారి , చొక్కరావు ,సత్యనారాయణ రావు హేమాహేమీ లు రాజకీయ ఉద్ధండులు ఉన్నారనీ గుర్తు చేశారు నేను ఎంపీగా ఉన్నప్పుడు వారి కుమారుడు వివేక్ తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్రం కోసం ఉద్యమించాల్సిన వాటిపై మాకు సలహాలు సూచనలు చేసేవారు..వారికి ఘనమైన నివాళి అర్పిస్తున్నా.. అని పేర్కొన్నారు

# ఎమ్మెల్యేల ప్రజా సంబంధాల అధికారుల (ూ=ూ) అవగాహన వర్క్‌షాప్‌లో పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ అక్టోబర్ 5 జన తెలంగాణ**

తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కార్యాలయం (జమీ) ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే భవన్ వేదికగా శాసనసభ్యుల (మీూాం) వద్ద పనిచేసే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ల (ూ=ూం) కోసం ఏర్పాటు చేసిన "వన్ డే వర్క్‌షాప్" (ఒక రోజు అవగాహన సదస్సు) లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య



అతిథిగా పాల్గొన్నారు.

ఎంపీ చామల మాట్లాడుతూ

ప్రజాప్రతినిధులకు మరియు ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే పి.ఆర్.ఓ (ూ=ూ)ల పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలోనూ, సమాచార మార్పిడిని వేగవంతం చేయడంలోనూ మెరుగైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

ప్రజా సమస్యలను త్వరితగతిన ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారంలో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పి.ఆర్.ఓ లు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై దాడులు జరగడం శోచనీయం....!

**--కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్.**




**కరీంనగర్ అక్టోబర్ 5 జన తెలంగాణ**

న్యాయవాదుల సంరక్షణ చట్టం వచ్చినా కూడా దాడులు జరగడం చాలా శోచనీయమని కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ విచారం వ్యక్తం చేసారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో బోదాసు రమేష్ అనే న్యాయవాదిపై జరిగిన దాడి సందర్భంగా సోమవారం కరీంనగర్ జిల్లా కోర్టు లో విధుల బహిష్కరణ చేసి నిరసన వ్యక్తం చేశారు.న్యాయం కోసం పోరాటం చేసే క్రమంలో న్యాయవాదుల పైనే దాడులు జరిగితే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందనే విషయాన్ని సమాజం గమనించాలని అన్నారు.ఇలాంటి దాడుల సంస్కృతి ఇలాగే కొనసాగితే విజ్ఞాన వంతులు న్యాయవాదులు వృత్తికి రాలేరని భాదను వ్యక్తం చేసారు. దాడులకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చట్టరిత్యా చర్యలు రమేష్ పై నమోదైన కౌంటర్ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం దృష్టి సారించాలని నిరసన లో పాల్గొన్న పలువురు సీనియర్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.సంయుక్త కార్యదర్శి సుంకె దేవకిషన్,క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శి సీనియర్ బెజ్జంకి శ్రీకాంత్,ఈసి సభ్యులు చెల్లోజు భూమాచారి,ఏ.రాములు,చౌడమల్ల వీరస్వామి,బి శంకర్,మహేందర్,బి.శ్రీకాంత్,శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయంగా స్వల్పకాలిక పంటల సాగును ప్రోత్సహించాలి

**రబీ 2026-27 కార్యాచరణ ప్రణాళికపై వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ డ వ్యవసాయ కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్**




**హైదరాబాద్, అక్టోబర్ 5: జన తెలంగాణ**

రబీ (యాసంగి) 2026-27 కార్యాచరణ ప్రణాళికపై వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ మరియు వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, ఐ.ఏ.ఎస్. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా, తక్కువ నీటితో సాగయ్యే స్వల్పకాలిక పప్పుధాన్యాలు, నూనె గింజల పంటలతో పాటు అధిక ఆదాయాన్నిచ్చే కూరగాయల పంటల సాగు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించి, పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా యాసంగి సీజన్‌కు సంబంధించిన సమీక్షా సమావేశాలు నిర్వహించలని అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. క్షేత్రస్థాయి నుంచి సేకరించిన అంశాలను క్రోడీకరించి, రబీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రభుత్వానికి నివేదించనున్నారు. క్షేత్రస్థాయి అధికారులు మరియు శాస్త్రవేత్తలు రైతులకు తక్కువ నీటితో పండే పంటల ఎంపిక, అనువైన విత్తన రకాలు, పంట యాజమాన్య పద్ధతులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.అదేవిధంగా, వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయంలో ఎరువుల కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. యాసంగి సీజన్‌కు సరిపడా ఎరువుల సరఫరా, ప్రస్తుత నిల్వల స్థితిగతులపై సమీక్షించి, రాబోయే సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి, ఐ.ఏ.ఎస్., ఉద్యానవన శాఖ సంచాలకులు డా. యాస్మీన్ బాషా, ఐ.ఏ.ఎస్. పాల్గొన్నారు. వీరితో పాటు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, అంతర్జాతీయ అర్ధ-శుష్క ఉష్ణమండల పంటల పరిశోధనా సంస్థ (ఇక్రిశాట్), కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ (క్రిడా), భారత వాతావరణ శాఖ (×వీణ), భారతీయ వరి పరిశోధనా సంస్థ (××==), భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ (××వీ=), భారతీయ నూనె గింజల పరిశోధనా సంస్థ (××ూ=), ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయాల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్ ల తనిఖీలు..

**హైదరాబాద్ అక్టోబర్ 5 జన తెలంగాణ**

ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్లు ఏ అండ్ బి టీం ల సిఐలు రమేష్, గణపతి రెడ్డి సిబ్బంది కలిసి పహాడ్ షరీఫ్ వద్ద ఎయిర్ పోర్ట్ నుంచి వస్తున్న వాహనాలను తనిఖీలు చేశారు.



ఈ తనిఖీల్లో లో 42 మద్యం బాటిల్లు గోవా ఢిల్లీ ప్రాంతాల నుంచి వస్తున్నట్లుగా గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సి అండ్ డి టీముల సిఐలు వెంకటేశ్వర్లు, నాగరాజులు సిబ్బంది కలిసి చేపట్టిన తనిఖీల్లో 81 మద్యం బాటిల్లు పట్టుబడ్డాయి. పట్టుబడిన మద్యం బాటిల్లను శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐలు తెలిపారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# చింతన్ శివిర్‌లో నితిన్ గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక భేటీ

**తెలంగాణ కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి -**
**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**
**ఎల్‌బీనగర్--హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ వెంటనే మంజూరు చేయాలని కోరిన మంత్రి**
**చీఎ-65 6ం2 లేన్ల విస్తరణ, === ఉత్తర--దక్షిణ భాగాలు, హైదరాబాద్--అమరావతి ఎక్స్‌ప్రెస్‌వేపై చర్చ**
**పర్వతమాల కింద 5 రోప్‌వేలు, జ=xఖీ కింద 33 పనులు, 3 =ూదీ/=ఖదీలకు మంజూరు కోరిన మంత్రి**
**హైదరాబాద్--శ్రీశైలం చీఎ-765పై ఎలివేటెడ్ కారిడార్‌కు ప్రత్యేక విజ్ఞప్తి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ ఇన్ఫ్రా పై ప్రత్యేక దృష్టి సారించిందని వివరించిన మంత్రి**
**మంత్రి కోమటి రెడ్డి విజ్ఞప్తి చేసిన రాష్ట్ర ప్రాజెక్టుల అంశంపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**

**హైదరాబాద్ అక్టోబర్ 5 జన తెలంగాణ**

గుజరాత్ రాష్ట్రం నర్మదజిల్లాలోని ఎక్తానగర్ స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న చింతన్ శివిర్--2026 రెండు రోజుల కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అట్టహాసంగా ప్రారంభించారు.మొదటి రోజు సమావేశంలో పలు రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టుల్లో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం వంటి వివిధ అంశాలపై జరిగిన చర్చ అనంతరం..కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి కోమటి రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు, కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు, నిధుల మంజూరీలు, జాతీయ రహదారుల అభివృద్ధి అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ ఇన్ఫ్రా పై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి వివరించారు. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధి, సేతు బంధన్,జ=xఖీ పనులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంతో పాటు హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేలా పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి సహకారం అందించాలని నితిన్ గడ్కరీని కోరారు.

ఎల్‌బీనగర్--హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్
హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మీ. మేర డబుల్ డెక్కర్ విధానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని మంత్రి కోరారు.ఇప్పటికే ఎన్‌హెచ్-65లో ఎల్‌బీనగర్--మల్కాపూర్ సెక్షన్‌ను సర్వీస్ రోడ్లతో సహా ఆరు(6ం2) లేన్లుగా అభివృద్ధి చేసేందుకు రూ.545 కోట్లతో కేంద్రం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. ఎక్కువగా నిర్మాణాలు ఉన్న ప్రాంతాల్లో ఆర్ఈ వాల్‌కు బదులుగా వయాడక్ట్ విధానంలో నిర్మాణం చేపట్టాలని ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని వివరించారు.మియాపూర్--ఎల్‌బీనగర్ మెట్రో రైలు కారిడార్‌ను రెండో దశలో హయత్‌నగర్ వరకు



పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, మెట్రోతో సమన్వయం ఉండేలా డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు 2026--27 వార్షిక ప్రణాళికలో చోటు కల్పించి మంజూరు చేయాలని కోరారు.

**పర్వతమాల కింద 5 రోప్‌వే ప్రాజెక్టులు**

తెలంగాణలో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు పర్వతమాల పథకం కింద రూ.1,230 కోట్ల అంచనా వ్యయంతో ఐదు రోప్‌వే ప్రాజెక్టులకు మంజూరు ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, నల్గొండ హనుమాన్ హిల్, నాగార్జునసాగర్--నాగార్జునకొండ, పెద్దపల్లి జిల్లా మంథని రామగిరి కోట, నిజామాబాద్ కిల్లా రామాలయం ప్రాంతాల్లో ఈ రోప్‌వేలను ప్రతిపాదించినట్లు తెలిపారు. ఇవి భక్తులు, పర్యాటకులు, స్థానిక ప్రయాణికులకు సౌకర్యం కల్పించడంతో పాటు పర్యావరణహిత రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి దోహదపడతాయని వివరించారు.

**మూడు కీలక =ూదీ/=ఖదీలకు మంజూరు**

2026--27 ఆర్థిక సంవత్సరానికి సేతు బంధన్ పథకం కింద మూడు కీలక =ూదీ/=ఖదీ ప్రాజెక్టులకు మంజూరు ఇవ్వాలని మంత్రి కోరారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం బైపాస్ వద్ద నాలుగు లేన్ల =ూదీ, పెద్దపల్లి జిల్లాలో సుల్తానాబాద్ వద్ద రెండు లేన్ల =ూదీ, నల్గొండ జిల్లాలో పగిడిపల్లి--నడికుడి రైల్వే సెక్షన్‌లో నాలుగు లేన్ల =ూదీ నిర్మాణ ప్రతిపాదనలను కేంద్రం పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

**చీఎ-65 ఆరు లేన్ల విస్తరణకు వేగంగా ఆమోదాలు**

తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే హైదరాబాద్--విజయవాడ--మచిలీపట్నం చీఎ-65ను ఆరు(6ం2) లేన్లుగా విస్తరించే ప్రాజెక్టును వేగవంతం చేయాలని మంత్రి కోమటి రెడ్డి,నితిన్ గడ్కరీని కోరారు.ప్రస్తుతం ఈ రహదారిపై ట్రాఫిక్ 1.20 లక్షలకు పైగా ్రాజఖంకు చేరిందని, అనేక ప్రమాదకర ప్రాంతాలు, బ్లాక్‌స్పాట్లు ఉన్నాయని తెలిపారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా రహదారిని విస్తరించడంతో పాటు రోడ్డు భద్రతను మెరుగుపరచడం అత్యవసరమని చెప్పారు.ఈ ప్రాజెక్టుకు అలైన్‌మెంట్ ఆమోదం, ్రూూజ, ్రర్రూూజ ఆమోదాలు ఇప్పటికే లభించాయని, జజజూూ ఆమోదం కోసం సిఫారసు చేసిన నేపథ్యంలో త్వరగా తుది ఆమోదం లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.చీఎ-765పై ఎలివేటెడ్ కారిడార్‌హైదరాబాద్--శ్రీశైలం చీఎ-765లో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి మంజూరు ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.అటవీ ప్రాంతంలో రహదారి విస్తరణకు ఎదురవుతున్న సమస్యలకు ఎలివేటెడ్ కారిడార్ పరిష్కారంగా నిలుస్తుందని, శ్రీశైలం వెళ్లే భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడంతో పాటు నల్లమల అటవీ ప్రాంత పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఇది దోహదపడుతుందని వివరించారు.జ=xఖీ కింద 33 పనులకు రూ.1,227.75 కోట్ల మంజూరు కోరిన మంత్రి2026--27 ఆర్థిక సంవత్సరానికి (జ=xఖీ) పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో 33 రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.మొత్తం 511.68 కి.మీ. పొడవుతో చేపట్టనున్న ఈ పనులకు రూ.1,227.75 కోట్ల అంచనా వ్యయం అవుతుందని తెలిపారు. గౌరవ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన ఈ పనులు రాష్ట్రవ్యాప్తంగా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో కీలకమని, వీటిని పరిశీలించి 2026--27 జ=xఖీ పథకం కింద మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు.=== ఉత్తర భాగానికి ఆర్థిక, కేబినెట్ ఆమోదం కోరిన మంత్రిహైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డులోని ఉత్తర భాగానికి ఆర్థిక, కేంద్ర మంత్రివర్గ ఆమోదం త్వరగా ఇవ్వాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.సంగారెడ్డి--నర్సాపూర్--తూప్రాన్--గజ్వేల్--జగదేవ్‌పూర్--భువనగిరి--చౌటుప్పల్ మార్గంలో 161.518 కి.మీ. మేర నిర్మించనున్న === ఉత్తర భాగానికి భూసేకరణ వ్యయంలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఇప్పటికే 90 శాతానికి పైగా భూములకు అవార్డులు ఆమోదమయ్యాయని, చీనూ× టెండర్లు కూడా ఆహ్వానించినందున వీలైనంత త్వరగా ఆర్థిక, కేబినెట్ ఆమోదాలు ఇవ్వాలని కోరారు.అదే సమయంలో హైదరాబాద్ చుట్టూ పూర్తి రింగ్‌ను ఏర్పాటు చేసేందుకు === దక్షిణ భాగాన్ని కూడా ఉత్తర భాగంతో సమానంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ, పారిశ్రామిక పార్కులు, రేడియల్ రోడ్లు తదితర భవిష్యత్ మౌలిక వసతులకు దక్షిణ === కీలకంగా మారుతుందని వివరించారు.

**హైదరాబాద్--అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య భవిష్యత్ కనెక్టివిటీని మరింత బలోపేతం చేసే హైదరాబాద్--అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు సంబంధించి డీపీఆర్ ప్రక్రియను వేగవంతం చేసి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని మంత్రి కోరారు.ఈ ఎక్స్‌ప్రెస్‌వేను తెలంగాణలోని డ్రైపోర్టుతో అనుసంధానం చేయడం ద్వారా సరుకు రవాణా సులభతరం అవుతుందని, ఆర్థిక కార్యకలాపాలు, పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. బందర్ పోర్టుకు స్పర్ కనెక్టివిటీ కల్పించే అవకాశం కూడా ఉందని వివరించారు.తెలంగాణ అభివృద్ధికి కీలకమైన ఈ ప్రాజెక్టులన్నింటినీ సానుకూలంగా పరిశీలించి, కేంద్ర స్థాయిలో అవసరమైన అనుమతులు, నిధుల మంజూరీలు, కేబినెట్ ఆమోదాలను త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్రానికి సహకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు.మంత్రి రాష్ట్ర ప్రాజెక్టుల కోసం చేసిన విజ్ఞప్తుల పట్ల నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు.మంత్రి వెంట ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,చీఫ్ ఇంజనీర్లు బి.వి రావు, ధర్మారెడ్డి, వసంత్ నాయక్ పలువురు అధికారులు ఉన్నారు.

# వరి పొలాలను పరిశీలించిన సిఎండి జితేష్ వి. పాటిల్

**హైదరాబాద్ అక్టోబర్ 5 జన తెలంగాణ**

మెదక్ జిల్లా కొల్చారం మండలం కొల్చారం గ్రామంలో పర్యటించిన టీజీఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి. పాటిల్ రైతులు పోచయ్య, రాములు సాగు చేస్తున్న వరి పొలాలను పరిశీలించారు. వారు ఎన్ని ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారో, ప్రస్తుతం పంట ఏ దశలో ఉందో, గింజ ఎదుగుదల స్థితి, కోతకు రావడానికి ఎంత సమయం పడుతుందో వివరంగా అడిగి తెలుసుకున్నారు.అలాగే సాగునీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, వ్యవసాయ మోటార్ల పనితీరు, రైతులకు విద్యుత్ సరఫరా ఏ సమయాల్లో అందుతున్నది, సరఫరా నాణ్యత ఎలా ఉందనే అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. రైతుల అభిప్రాయాలను తెలుసుకుని వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం యూసఫ్‌పేట్ గ్రామంలో రైతులు బయలు అశోక్, సిద్ధిరాం రెడ్డి, యాదగిరిలతో సిఎండి సమావేశమయ్యారు. ఒక ఎకరం వరి సాగుకు నారు, నాటు, ఎరువులు, పురుగుమందులు, కలుపు నివారణ, కూలీ ఖర్చులు, కోత మరియు రవాణా వరకు మొత్తం ఎంత వ్యయం అవుతుందో అడిగి తెలుసుకున్నారు. అలాగే పంట విక్రయం అనంతరం రైతులకు వాస్తవంగా ఎంత ఆదాయం మిగులుతుందో వివరాలు సేకరించారు.రైతులు ఎకరానికి సుమారు రూ.10,000 నుండి రూ.15,000 వరకు మాత్రమే నికర లాభం మిగులుతుందని వివరించగా, సిఎండి గారు ప్రత్యామ్నాయ ఆదాయ వనరులపై దృష్టి సారించాలని సూచించారు. రైతుల భూవిస్తీర్ణాన్ని తెలుసుకుని, చేపల పెంపకం, ములగ సాగు, కూరగాయల సాగు, కోళ్ల పెంపకం, ఆరుతడి పంటలు మరియు ఇతర అనుబంధ వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను చేపట్టడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలను అభివృద్ధి చేసుకుంటే రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని సిఎండి సూచించగా, రైతులు సానుకూలంగా స్పందించారు. వచ్చే సంవత్సరం నుంచి ప్రత్యామ్నాయ పంటలు మరియు అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలను కూడా చేపట్టేందుకు ప్రయత్నిస్తామని రైతులు తెలిపారు. దీంతో రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడటంతో పాటు స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలు పెరుగుతాయని సిఎండి గారు పేర్కొన్నారు.

# అక్టోబరు 21 న అమరవీరుల సంస్మరణకు సభ కు ఏర్పాట్లు

**- గోషామహల్ పోలీస్ స్టేడియాన్ని పరిశీలించిన డిజిపి సి. వి. ఆనంద్**
**- సభావేదిక, రాకపోకలు, పార్కింగ్‌పై సమీక్ష**
**- పోలీసు అమరవీరులకు ఘన నివాళులర్పించేలా ఏర్పాట్లు**
**- నిర్మాణ పనుల్లో జాప్యంపై వద్దు**
**- వచ్చే ఏడాది అక్టోబరుకల్లా పనులన్నీ పూర్తి చేయాలి : డిజిపి**

**హైదరాబాద్, అక్టోబరు 5 :జన తెలంగాణ**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని డిజిపి సి. వి. ఆనంద్ అధికారులను ఆదేశించారు. అక్టోబరు 21న గోషామహల్ పోలీస్ స్టేడియంలో నిర్వహించనున్న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి సంబంధించి సోమవారం స్టేడియాన్ని పరిశీలించి న ఆయన పలు ఏర్పాట్లపై సమీక్షించారు.సభా వేదిక నిర్మాణం, ప్రముఖుల రాకపోకలు, ప్రవేశ, నిష్ర్కమణ మార్గాలు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమానికి హాజరయ్యే పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. జన సమూహాన్ని దృష్టిలో ఉంచుకుని మార్గాలను స్పష్టంగా గుర్తించాలని, వివిధ విభాగాల మధ్య సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు.



**నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి**

స్టేడియంలో కొనసాగుతున్న వివిధ నిర్మాణ పనుల పురోగతిని డిజిపి సమీక్షించారు. 48 గుర్రాలకు వసతి కల్పించే ఆధునిక అశ్వశాల సముదాయం, పోలీసు జాగిలాల కెన్నెల్స్, ఐదు అంతస్తుల సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ (సీఏఆర్) భవనం, క్రీడా మైదానాలు, అథ్లెటిక్స్ సదుపాయాల నిర్మాణాలను పరిశీలించారు.పనుల్లో జరుగుతున్న జాప్యంపై చేయవద్దన్నారు. అధికారులు, ఇంజినీర్లు సమన్వయంతో పనిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది అక్టోబరు నాటికి స్టేడియం సముదాయాన్ని అన్ని సదుపాయాలతో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు.విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో కార్యక్రమాన్ని గౌరవప్రదంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు డిజిపి ముందస్తు ఏర్పాట్లను సమీక్షించారు.

# ఎవీఖ(ూూ) ×చీఖజ బలపరిచిన ఎజొఖ, ూజొఖ యూనియన్ ఎన్నికల సన్నాహక సమావేశం

**కూకట్‌పల్లి అక్టోబర్ 5 జన తెలంగాణ**

ఎవీఖ(ూూ) ×చీఖజ బలపరిచిన ఎజొఖ, ూజొఖీ యూనియన్ ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిటీపీసీసీ వైస్-ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ లి హాజరై కార్మికులు, యూనియన్ నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.బండి రమేష్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల ఐక్యతే వారి బలమని, ఎజొఖ, ూజొఖీ యూనియన్లను మరింత బలోపేతం చేసి కార్మికుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్న యూనియన్ నాయకత్వాన్ని అభినందించిన బండి రమేష్ గారు, రాబోయే యూనియన్ ఎన్నికల సన్నాహాల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోల్ల నాగిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పుష్ప రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డీసీసీ వైస్-ప్రెసిడెంట్ రాఘవేంద్రరావు, ఎవీజొ వ్యవస్థాపకులు ఈ. ఆస్వాదమరెడ్డి, ఎజొఖ అధ్యక్షులు మొగుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, బస్ డిపో పర్సన్స్ యూనియన్ నాయకులు, బస్ డిపో నాయకులు, కార్మికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భజల నాణ్యత ప్రాంతాన్నిబట్టి మారుతుందని, అందువల్ల బోరు నీటిని నేరుగా తాగునీటిగా వినియోగించే ముందు దాని నాణ్యతను పరీక్షించుకోవాలని జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి, ఐఏఎస్ సూచించారు.

ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించడమే జలమండలి ప్రథమ ప్రాధాన్యమని తెలిపారు. వివిధ జలవనరుల నుంచి సేకరిస్తున్న రోజుకు సుమారు 560 వీ+ణ నీటిని నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి చేసిన అనంతరమే సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. నీటి వనరు నుంచి వినియోగదారుడి నల్లా వరకు ప్రతి దశలో నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, సమస్య గుర్తిస్తే తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి తిరిగి నమూనాలను పరీక్షించి నాణ్యతను నిర్ధారిస్తున్నామని వివరించారు. తాగునీటి నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.జలమండలి ఎంతో వ్యయప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాల్లోని జలవనరుల నుంచి నీటిని నగరానికి తరలించి, శుద్ధి చేసి ప్రజలకు అందిస్తోందని ఎండీ తెలిపారు. రానున్న రోజుల్లో నీటి లభ్యతపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, ఇలా శుద్ధి చేసి సరఫరా చేస్తున్న విలువైన తాగునీటిని వృథా చేయకుండా ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నీటి బొట్టును బాధ్యతగా వినియోగించి, అందరికీ సమానంగా నీరు అందేలా జలమండలికి సహకరించాలని కోరారు.



# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమ నివేదిక

హైదరాబాద్ అక్టోబర్ 5 జన తెలంగాణ

+ూవీజ ప్రధాన కార్యాలయంలో కింది అధికారుల సమక్షంలో 'ప్రజావాణి' ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించబడింది:
కమిషనర్, +ూవీజ
అదనపు కమిషనర్ (పరిపాలన), GHMC
జోనల్ కమిషనర్ (రాజేంద్రనగర్ జోన్), GHMC
అదనపు పోలీస్ సూపరింటెండెంట్ (విజిలెన్స్), GHMC
అదనపు కమిషనర్ (ఆరోగ్యం మరియు పారిశుధ్యం), GHMC
అదనపు కమిషనర్ (ఖజణ ఽ ఎస్టేట్స్), GHMC
చీఫ్ సిటీ ప్లానర్, GHMC
చీఫ్ ఇంజనీర్, GHMC
కార్యదర్శి, GHMC
డైరెక్టర్ (ఖదీణ), GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), GHMC
చీఫ్ వెటర్నరీ ఆఫీసర్, GHMC
అదనపు చీఫ్ సిటీ ప్లానర్లు, GHMC
ఎస్టేట్ ఆఫీసర్, GHMC
పర్సనల్ ఆఫీసర్, GHMC
జోన్ల వారీగా స్వీకరించిన ఫిర్యాదులు:
షంషాబాద్ జోన్: 07
రాజేంద్రనగర్ జోన్: 07
చార్మినార్ జోన్: 0
గోల్కొండ జోన్: 02
ఖైరతాబాద్ జోన్: 10
సికింద్రాబాద్ జోన్: 02
ప్రధాన కార్యాలయం: 29
మొత్తం స్వీకరించిన ఫిర్యాదులు: 57

# గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థిని కోలేటి కనిష్కకు ఐఐటీ మద్రాస్ లో సీటు

**పెద్దపల్లి అక్టోబర్ 5 జన తెలంగాణ**

గాయత్రి జూనియర్ కళాశాల, పెద్దపల్లి లో ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేసుకొన్న విద్యార్థిని కోలేటి కనిష్క, ఐఐటి మద్రాస్ నిర్వహించిన ప్రత్యేక ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి బీఎస్సీ డేటా సైన్స్ అండ్ అప్లికేషన్స్ కోర్సులో సీటు సంపాదించింది.ఈ సందర్భంగా కోలేటి కనిష్క మాట్లాడుతూ, గాయత్రి జూనియర్ కళాశాల అధ్యాపక బృందం అందించిన ప్రత్యేక శ్రద్ధ, నాణ్యమైన బోధన, నిరంతర మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధించగలిగానని పేర్కొంది. తన విజయానికి సహకరించిన అధ్యాపకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ గారు కోలేటి కనిష్కను ఘనంగా అభినందించారు. విద్యార్థిని విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# రామప్పకు సింగరేణి మైనింగ్ తో ముప్పు అవాస్తవం

**సమగ్ర శాస్త్రీయ అధ్యయనం తర్వాతే మైనింగ్‌పై ముందుకు**
**సింగరేణి యాజమాన్యం స్పష్టీకరణ**

**హైదరాబాద్ అక్టోబరు 5, జన తెలంగాణ**

ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప గుడికి సింగరేణి మైనింగ్ తో ముప్పు పొంచి ఉందని వస్తున్న వార్తలు కేవలం అపోహలు, అవాస్తవాలు మాత్రమే అని సింగరేణి యాజమాన్యం సోమవారం ఒక ప్రకటన లో స్పష్టం చేసింది.
సింగరేణి ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపూర్ లో చేపట్టాలని తలపెట్టిన వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు విషయంలో సమగ్రంగా శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాతే ముందుకు వెళ్లాలని నిర్ణయించామని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ విషయంలో భారత పురావస్తు శాఖ, ఇతర ప్రతిష్టాత్మక సంస్థలు శాస్త్రీయంగా అధ్యయనం చేసి ఇచ్చే నివేదికల ఆధారంగానే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొంది.
బాధ్యతాయుతమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న సింగరేణి తెలంగాణకు చెందిన ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప గుడికి ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం చేకూర్చబోదని, వారసత్వ సంపద పరి రక్ష ణ కు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేసింది. పర్యావరణహితమైన చట్టబద్ధమైన మైనింగ్ కార్యకలాపాలు మాత్రమే సింగరేణి అధిక ప్రాధాన్యాలు అని పునరుద్ఘాటించింది.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 06, 2026

# భూగర్భజల నాణ్యతపై అప్రమత్తత అవసరం: జలమండ

**హైదరాబాద్ అక్టోబర్ 5 జన తెలంగాణ**

ఇటీవల సోషల్ మీడియాలో వచ్చిన వీడియోలలో /సర్వేలో పరీక్షించినవి భూగర్భజల నమూనాలే.. జలమండలి సరఫరా చేసే శుద్ధి చేసిన నల్లా నీరు కాదుప్రాంతాన్నిబట్టి మారుతున్న భూగర్భజల నాణ్యత.. తాగేముందు పరీక్షించుకోవాలి రోజుకు సుమారు 560 వీ+ణ నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్న జలమండలి రోజూ సుమారు 5,500 నమూనాల పరీక్షలు.. వనరు నుంచి వినియోగదారుడి నల్లా వరకు నిరంతర నిఘా మూడు దశల్లో క్లోరినేషన్.. టెయిల్ ఎండ్ వరకు అవశేష క్లోరిన్ ఉండేలా చర్యలు 'నాణ్యత' యాప్‌తో రియల్‌టైమ్ పర్యవేక్షణ కలుషిత సమస్యలు, లీకేజీల గుర్తింపునకు +×ూ టెక్నాలజీ.. అన్ని జోన్లలో 10 ప్రత్యేక బృందాలు హైదరాబాద్ నగరంలో తాగునీటి నాణ్యతకు సంబంధించి ఇటీవల ప్రచారంలోకి వచ్చిన ఒక వీడియో/సర్వేలో పరీక్షించిన నీటి నమూనాలు భూగర్భజల వనరులకు సంబంధించినవేనని, అవి జలమండలి శుద్ధి చేసి నల్లాల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి నమూనాలు కావని జలమండలి స్పష్టం చేసింది. భూగర్భజలాలపై నిర్వహించిన పరీక్షల ఫలితాలను జలమండలి సరఫరా చేసే శుద్ధి చేసిన తాగునీటికి అన్వయించడం సరికాదని పేర్కొంది.భూగర్భజల నాణ్యత ప్రాంతాన్నిబట్టి మారుతూ ఉంటుంది. సహజ భౌగోళిక పరిస్థితులు, స్థానిక పరిసరాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో ఎణూ, హార్డ్‌నెస్, ఫ్లోరైడ్, నైట్రేట్ తదితర పారామీటర్లు తాగునీటికి నిర్దేశించిన ప్రమాణాలకు భిన్నంగా ఉండే అవకాశం ఉంది. అందువల్ల బోరు నీరు లేదా ఇతర భూగర్భజలాలను తాగునీటిగా వినియోగించే ముందు వాటి నాణ్యతను పరీక్షించి, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని జలమండలి సూచించింది.

రోజుకు సుమారు 560 వీ+ణ నీటి శుద్ధి:

జలమండలి వివిధ జలవనరుల నుంచి సేకరిస్తున్న రోజుకు సుమారు 560 వీ+ణ నీటిని శుద్ధి కేంద్రాల్లో నిర్దేశిత తాగునీటి ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి చేసిన అనంతరమే వినియోగదారులకు సరఫరా చేస్తోంది. నీటి వనరుల నుంచి శుద్ధి కేంద్రాలు, మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, సర్వీస్ రిజర్వాయర్లు, పంపిణీ వ్యవస్థ మీదుగా వినియోగదారుడి నల్లా వరకు ప్రతి దశలో నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తోంది.

రోజూ సుమారు 5,500 నమూనాల పరీక్షలు:

జలమండలి క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ టెస్టింగ్ (ూూ) విభాగం, ాడవీ సిబ్బంది, లైన్‌మెన్లు, థర్డ్ పార్టీ సంస్థల ద్వారా నీటి సరఫరా సమయంలోనే రోజుకు సుమారు 5,500 నీటి నమూనాలపై నాణ్యత పరీక్షలు, పర్యవేక్షణ జరుగుతోంది.

ముఖ్యంగా టెయిల్ ఎండ్ ప్రాంతాలు, మురికివాడలు, లోతట్టు ప్రాంతాలు, కాలుష్యానికి అవకాశం ఉన్న ప్రాంతాలు, సర్వీస్ రిజర్వాయర్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పరీక్షల్లో ప్రతికూల ఫలితం నమోదైతే వెంటనే కారణాలను గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపడుతున్నారు. సమస్య పరిష్కరించిన అనంతరం తిరిగి నమూనాలను పరీక్షించి నీటి నాణ్యతను నిర్ధారిస్తున్నారు.

చీూదీూ గుర్తింపు పొందిన కేంద్ర ప్రయోగశాల:

తాగునీటి నాణ్యత పర్యవేక్షణ కోసం జలమండలిలో 1992 నుంచి క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ టెస్టింగ్ (ూూ) విభాగం ప్రత్యేకంగా పనిచేస్తోంది. ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్‌లో చీూదీూ గుర్తింపు పొందిన కేంద్ర ప్రయోగశాలతో పాటు మీరాలం, సికింద్రాబాద్ కంట్రోల్ రూమ్, హైదర్‌నగర్, సాహెబ్‌నగర్, రాజంపేట, పెద్దాపూర్ ప్రాంతాల్లో ప్రత్యేక ప్రయోగశాలలు పనిచేస్తున్నాయి.

తాగునీటిలో జూన, రంగు, వాసన, టర్బిడిటీ, ఆల్కలినిటీ, హార్డ్‌నెస్, ఎణూ, నైట్రేట్, ఫ్లోరైడ్, క్లోరైడ్, సల్ఫేట్, ఐరన్, మాంగనీస్, అవశేష క్లోరిన్ తదితర భౌతిక--రసాయన పారామీటర్లను ×ూ 10500:2012 ప్రమాణాలకు అనుగుణంగా పరీక్షిస్తున్నారు. టోటల్ కోలిఫామ్, ఈ-కోలి వంటి బ్యాక్టీరియా ఉనికిని గుర్తించేందుకు బ్యాక్టీరియాలజికల్ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు.

మూడు దశల్లో క్లోరినేషన్:

తాగునీటి భద్రతలో కీలకమైన క్లోరినేషన్ ప్రక్రియను జలమండలి మూడు దశల్లో నిర్వహిస్తోంది. ముడి నీరు శుద్ధి కేంద్రానికి చేరినప్పుడు ప్రీ-క్లోరినేషన్, శుద్ధి అనంతరం పోస్ట్-క్లోరినేషన్, సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ చేపడుతోంది.

నీటి శుద్ధి కేంద్రాలు, ప్రధాన జలాశయాలు, సర్వీస్, పంపిణీ రిజర్వాయర్ల వద్ద సుమారు 330 క్లోరినేషన్ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. తద్వారా పంపిణీ వ్యవస్థ చివరి ప్రాంతాలైన టెయిల్ ఎండ్ వరకు అవసరమైన స్థాయిలో అవశేష క్లోరిన్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

'నాణ్యత' యాప్‌తో రియల్‌టైమ్ పర్యవేక్షణ:

నీటి నాణ్యత పరీక్షల్లో పారదర్శకత, వేగం పెంచేందుకు జలమండలి 'నాణ్యత' (చీఝఅఎఫ్ఝ్ర) మొబైల్ యాప్ను వినియోగిస్తోంది. ూూ శాంపిల్ టేకర్లు, ాడవీ సిబ్బంది క్షేత్రస్థాయిలో నిర్వహించే అవశేష క్లోరిన్ పరీక్షల వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేస్తున్నారు. దీంతో నీటి నాణ్యత పరిస్థితిని రియల్‌టైమ్‌లో పర్యవేక్షించి, సమస్య గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి చర్యలు చేపట్టేందుకు వీలవుతోంది.

కలుషిత సమస్యల గుర్తింపునకు 10 ప్రత్యేక బృందాలు:

గృహ నల్లా కనెక్షన్లు దెబ్బతినడం, స్థానిక బ్రాంచ్ పైప్‌లైన్లలో లీకేజీలు, రహదారి నిర్మాణం, కేబుల్, పైప్‌లైన్ తదితర అభివృద్ధి పనుల సమయంలో పైప్‌లైన్లు దెబ్బతినడం వంటి కారణాలతో కొన్ని సందర్భాల్లో పంపిణీ వ్యవస్థలో స్థానికంగా కలుషిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది.

ఇలాంటి సమస్యలను సత్వరమే గుర్తించి నిర్దేశిత ూూ గడువులో పరిష్కరించేందుకు సోలినాస్ ఏజెన్సీ ద్వారా అన్ని జోన్లలో 10 ప్రత్యేక బృందాలను జలమండలి ఏర్పాటు చేసింది. +×ూ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంతో ఈ బృందాలు పైప్‌లైన్ లీకేజీలు, కలుషితానికి అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి సంబంధిత విభాగాలతో సమన్వయం చేస్తున్నాయి. సమస్య పరిష్కరించిన అనంతరం తిరిగి నీటి నమూనాలను పరీక్షించి నాణ్యతను నిర్ధారిస్తున్నారు.

శుద్ధి చేసిన నీటికి ప్రాధాన్యం ఇవ్వాలి.. వృథా చేయొద్దు: ఎండీ అశోక్ రెడ్డి

# పోలవరం జల విద్యుత్ కేంద్రంలో కీలక ముందడుగు

**తొలి యూనిట్‌లో స్టాటర్ ఏర్పాటు ప్రారంభం**
**రోటర్ బిగింపు పనులకూ శ్రీకారంలి**
**పుష్కరాల నాటికి ఆరు యూనిట్లు సిద్ధం చేయడమే లక్ష్యం**



అక్టోబర్ 5: పోలవరం జల విద్యుత్ కేంద్రం నిర్మాణ పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. తొలి యూనిట్‌లో స్టాటర్ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించారు. ఏపీ జెన్‌కో (హైడల్) విభాగం డైరెక్టర్ సుజయ్‌కుమార్, నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్ ) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్ బాబు అంగర , జనరల్ మేనేజర్ ప్రసేన్‌జిత్ మజుందార్, ఏపీ జెన్‌కో సీఈలు రవీంద్రరెడ్డి, విశ్వేశ్వరరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొని పనుల పురోగతిని పరిశీలించారు. విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థలో అత్యంత కీలకమైన స్టాటర్ ఏర్పాటు ప్రారంభం కావడం ద్వారా తొలి యూనిట్ విద్యుత్ ఉత్పత్తికి మరింత చేరువైనట్లయింది. ఇదే సమయంలో రోటర్ బిగింపు పనులు కూడా ప్రారంభమయ్యాయి. పోలవరం జల విద్యుత్ కేంద్రంలో మొత్తం 12 యూనిట్లు నిర్మిస్తున్నారు. ఒక్కో యూనిట్ ద్వారా 80 మెగావాట్ల చొప్పున, మొత్తం 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. ప్రాజెక్టులో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ పనులను సమాంతరంగా చేపడుతూ పనులను వేగవంతం చేస్తున్నారు.

**టర్బైన్‌కు స్టాటర్ కీలకం**

జల విద్యుత్ కేంద్రంలో నీటి ప్రవాహంతో టర్బైన్ తిరిగినప్పుడు దానికి అనుసంధానమైన రోటర్ తిరుగుతుంది. రోటర్ చుట్టూ ఉండే స్థిర భాగమే స్టాటర్. రోటర్ తిరుగుతున్న సమయంలో స్టాటర్‌లో ఏర్పడే అయస్కాంత క్షేత్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అందువల్ల జనరేటర్‌లో స్టాటర్ అత్యంత కీలకమైన భాగం. స్టాటర్ ఏర్పాటు పూర్తవడం యూనిట్ ఎలక్ట్రో-మెకానికల్ పనుల్లో ఒక ముఖ్యమైన దశగా అధికారులు పేర్కొన్నారు.

స్టాటర్‌లో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన కాయిల్స్, కోర్ వంటి కీలక భాగాలు ఉంటాయి. రోటర్--స్టాటర్ మధ్య అత్యంత కచ్చితమైన సమన్వయం ఉండేలా వీటి ఏర్పాటు చేస్తారు. యంత్ర సామర్థ్యం, విద్యుత్ ఉత్పత్తి స్థిరత్వం, దీర్ఘకాలిక పనితీరులో స్టాటర్ కీలకం.

**లక్ష్యానికి అనుగుణంగా పనులు**

పుష్కరాల ప్రారంభం నాటికి తొలి ఆరు యూనిట్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. దీనికి అనుగుణంగా నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ , జెన్‌కో అధికారులు సమన్వయంతో పనులను వేగవంతం చేస్తున్నారు. సివిల్ నిర్మాణ పనులతో పాటు టర్బైన్, జనరేటర్, ఇతర ఎలక్ట్రో-మెకానికల్ పరికరాల ఏర్పాటు పనులను దశలవారీగా చేపడుతున్నారు.

ఈ సందర్భంగా ఏపీ జెన్‌కో హైడల్ విభాగం డైరెక్టర్ సుజయ్‌కుమార్ మాట్లాడుతూ.. పోలవరం జల విద్యుత్ కేంద్రం రాష్ట్ర విద్యుత్ అవసరాలకు ఎంతో ప్రాధాన్యమైన ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి యూనిట్ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగాలని అన్నారు. స్టాటర్, రోటర్ వంటి కీలక పరికరాల ఏర్పాటు సమయంలో అత్యంత కచ్చితత్వం అవసరమని, ఇంజినీరింగ్ ప్రమాణాలను పాటిస్తూ పనులు చేపట్టాలని సూచించారు. యూనిట్ల పనులు ఒక్కొక్క దశను దాటుతున్న కొద్దీ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం మరింత చేరువవుతుందని తెలిపారు. ఆరు యూనిట్లను నిర్దేశిత సమయానికి అందుబాటులోకి తీసుకురావడమే ప్రస్తుత ప్రధాన లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్ట్ ను అనుకున్న సమయానికి ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు.

**సమన్వయంతో పనులు..**

పోలవరం విద్యుత్ కేంద్రం నిర్మాణ సంస్థ ఎంఈఐఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్‌బాబు అంగర మాట్లాడుతూ.. ప్రాజెక్టులో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాల పనులను సమాంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలకమైన ఎలక్ట్రో-మెకానికల్ పరికరాల ఏర్పాటు పనులను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా చేపడుతున్నామని చెప్పారు.

తొలి యూనిట్‌లో స్టాటర్ ఏర్పాటు, రోటర్ బిగింపు పనులు ప్రారంభం కావడం ప్రాజెక్టు పురోగతిలో ముఖ్యమైన మైలురాయి అని పేర్కొన్నారు. పనుల వేగాన్ని పెంచడంతో పాటు ప్రతి దశలో నాణ్యత, భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఆరు యూనిట్లను లక్ష్య సమయానికి సిద్ధం చేసేందుకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగిస్తూ ఇంజినీరింగ్ బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని చెప్పారు.

**960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి**

పోలవరం జల విద్యుత్ కేంద్రంలోని 12 యూనిట్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే మొత్తం 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. జల విద్యుత్ కావడంతో ఇంధన వ్యయ భారం లేకుండా నీటి ప్రవాహాన్ని విద్యుత్ ఉత్పత్తికి వినియోగించుకునే అవకాశం ఉంటుంది. రాష్ట్ర విద్యుత్ వ్యవస్థలో పీక్ డిమాండ్ సమయంలో ఈ కేంద్రం ఉత్పత్తి చేసే విద్యుత్ కీలకంగా ఉపయోగపడనుంది. ప్రస్తుతం తొలి యూనిట్‌లో స్టాటర్, రోటర్ పనులు ప్రారంభం కావడంతో మిగిలిన యూనిట్లలోనూ సంబంధిత పనులను వేగవంతం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తిచేసేందుకు జెన్‌కో, ఎంఈఐఎల్ అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు.

# తప్పుడు పత్రాలు సమర్పిస్తే కఠిన చర్యలు




**-తెలంగాణ సీఈవో సుదర్శన్ రెడ్డి**

తెలంగాణ ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా పలు చోట్ల ఫారమ్-7 పత్రాలు పెద్ద ఎత్తున వెలుగులోకి వస్తుండటం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ప్రధానంగా ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ముషీరాబాద్, బహదూర్పుర నియోజకవర్గంలోని ప్రీ ప్రింటెడ్ దరఖాస్తులకు సంబంధించిన వీడియోలో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. ఈ అంశంపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఇవాళ స్పందించింది. ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియలో తప్పుడు సమాచారంతో నకిలీ దరఖాస్తులు సమర్పించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.. జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. ఈ క్రమంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల వద్దకు భారీ సంఖ్యలో ఓట్ల తొలగింపునకు సంబంధించి ఫారమ్-7 బల్క్ దరఖాస్తులు వస్తున్నాయని, అందులో అనేకంగా నకిలీవిగా వస్తున్నాయని సీఈవో కార్యాలయం దృష్టికి వచ్చింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన సీఈఓ.. ఓటర్ల జాబితాలో పేర్ల మార్పులు, చేర్పులు లేదా తొలగింపుల కోసం ఫారమ్-6, 66, 7, 8 ద్వారా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం లేదా తప్పుడు డిక్లరేషన్ ఇచ్చే అభ్యర్థులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫారం-7లపై నిబంధనల ప్రకారం ముందస్తు విచారణ జరిపిన తర్వాతే చర్యలు చేపట్టాలని సూచించారు.

## టెలికమ్యూనికేషన్ చట్టాలు, రైట్ ఆఫ్ వే నిబంధనల అమలుపై టీజీఎస్పీడీసీఎల్‌లో అవగాహన సదస్సు



**హైదరాబాద్, అక్టోబర్ 5:జన తెలంగాణ**

టెలికమ్యూనికేషన్ యాక్ట్--2023 మరియు టెలికమ్యూనికేషన్ రైట్ ఆఫ్ వే (=శీఔ) నిబంధనలు--2024 అమలుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ డ కమ్యూనికేషన్ శాఖ జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.3, తేదీ 22.08.2026 మరియు ఇంధన (పవర్-×) శాఖ జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.14, తేదీ 30.06.2026 అమలుపై టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని కళ్యాణ్‌నగర్ సెంట్రల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (సీపీటీఐ) లో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ (కామర్షియల్) ఎం. ప్రతిమ శోమ్ పాల్గొని టెలికమ్యూనికేషన్ చట్టాలు, రైట్ ఆఫ్ వే నిబంధనలు, విద్యుత్ సంస్థలు పాటించాల్సిన విధివిధానాలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, కాంట్రాక్టర్లు అందరూ "జదీఖణ (ఝుశ్రీశ్రీ దీవటశీతీవ్శీబ ణఅస్త్ర)" మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, భూగర్భ తవ్వకాలు లేదా త్రవ్వకాల పనులు చేపట్టే ముందు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. దీనివల్ల భూగర్భ టెలికమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలకు నష్టం జరగకుండా నివారించవచ్చని తెలిపారు.టెలికమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలకు నష్టం కలిగించిన పక్షంలో రూ.2 కోట్ల వరకు జరిమానా లేదా 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రెండూ విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.విద్యుత్ సంస్థల అధికారులు, కాంట్రాక్టర్లు, ఫీల్డ్ సిబ్బంది టెలికమ్యూనికేషన్ చట్టాలు మరియు రైట్ ఆఫ్ వే నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఈ వర్క్‌షాప్‌లో డివిజనల్ ఇంజనీర్లు (మాస్టర్ ప్లాన్), డివిజనల్ ఇంజనీర్లు (కన్‌స్ట్రక్షన్), డివిజనల్ ఇంజనీర్లు (లైన్స్), వివిధ సర్కిళ్లు మరియు జోన్ల డివిజనల్ ఇంజనీర్లు (టెక్నికల్), డివిజనల్ ఇంజనీర్లు (టెక్/మాస్టర్ ప్లాన్), అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు (ూణజులు) మరియు సీబీయూడీ (జదీఖణ) అధికారులు పాల్గొన్నారు.టెలికమ్యూనికేషన్ మౌలిక సదుపాయాల రక్షణ, భూగర్భ యుటిలిటీల భద్రత మరియు తవ్వకాల పనుల్లో సమన్వయం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

## ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితానికి మార్గదర్శి, ప్రేరణదాత డ భవిష్యత్ నిర్మాత.




**కరీంనగర్ అక్టోబర్ 5 జన తెలంగాణ**

అక్షర జ్ఞానాన్ని అందించడమే కాదు, విలువలు, క్రమశిక్షణ, సంస్కారం, బాధ్యతలను నేర్పించేవారే

ఉపాధ్యాయులు విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి, దానిని వెలికితీసి, విజయపథంలో నడిపించే శక్తి డ వారధి.లితన జ్ఞానాన్ని తరతరాలకు పంచుతూ సమాజాభివృద్ధికి పునాది వేసే మహనీయుడు ఉపాధ్యాయుడు.విద్యార్థి విజయమే తన విజయంగా భావించి, ప్రతి అడుగులోనూ అండగా నిలిచే వ్యక్తి ఉపాధ్యాయుడు.పుస్తకాల్లోని పాఠాలతో పాటు జీవిత పాఠాలను నేర్పించేవారే నిజమైన గురువులు.సమాజానికి జ్ఞానం, నైతికత, మానవతా విలువలను అందించే శక్తివంతమైన మార్గదర్శకులు ఉపాధ్యాయులని. గురువు చూపిన మార్గం విద్యార్థి జీవితానికి వెలుగుబాటగా నిలుస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి ప్రత్యేక వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక మంచి విద్యార్థిని మాత్రమే కాదు, ఒక మంచి పౌరుడిని కూడా తీర్చిదిద్దుతాడని, వారి అంకితభావం, సహనం, సేవా స్ఫూర్తి విద్యా వ్యవస్థకు బలమైన పునాది అని వారు అభివర్ణించారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం (ఔశీతీశ్రీన ఎఝుఎష్ట్రవతీం' ఝుఎ) ప్రతి సంవత్సరం అక్టోబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని. ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం, వారి ప్రాధాన్యతను గుర్తించడం ఈ రోజు ప్రధాన ఉద్దేశ్యమని వారు చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను, ఉత్తమ విద్యార్థులు ఉత్తమ సమాజాన్ని నిర్మిస్తారని చెప్పారు.. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ఆలోచింపచేసాయి. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికై ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తూ ఘన విజయాల వైపు పయనింపచేస్తున్న ఉపాధ్యాయులందరిని నరేందర్ రెడ్డి గారు ఘనంగా సత్కరించారు. విద్యారంగా అభివృద్ధిపై అహర్నిశలు కృషి చేస్తున్న నరేందర్ రెడ్డి గారిని ఉపాధ్యాయులందరూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు

**జేఎండీ మయాంక్ మిట్టల్**

**హైదరాబాద్ అక్టోబర్ 5జన తెలంగాణ**

ఎంసీసీ ఫిర్యాదులను నిశితంగా పర్యవేక్షించాలి
అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను పరిశీలించి పరిష్కరించాలి
కలుషిత నీటి సమస్యల పరిష్కారానికి రోబోటిక్ యంత్రాలను వినియోగించాలిలి
డ్యాష్‌బోర్డుల ద్వారా రెవెన్యూ వసూళ్ల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ

జలమండలి పరిధిలో నమోదవుతున్న ఎంసీసీ ఫిర్యాదుల పరిష్కారం, కలుషిత నీటి సమస్యల నివారణ, రెవెన్యూ వసూళ్ల పురోగతిపై జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ సోమవారం ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా పనితీరును సమీక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

ఎంసీసీలో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిశితంగా పర్యవేక్షించాలని, సంబంధిత అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యను పరిశీలించి సత్వర పరిష్కారం చేపట్టాలని ఆదేశించారు. తరచూ ఫిర్యాదులు నమోదయ్యే ప్రాంతాల్లో మూలకారణాలను గుర్తించి, సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ముఖ్యంగా కలుషిత నీటి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైన చోట రోబోటిక్ యంత్రాలను వినియోగించి సమస్య మూలాన్ని గుర్తించి పరిష్కరించాలని సూచించారు. డీజీఎంలు, మేనేజర్లు క్షేత్రస్థాయిలో ఉండి ఫిర్యాదుల పరిష్కారాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు.అనంతరం డ్యాష్‌బోర్డుల ఆధారంగా రెవెన్యూ వసూళ్ల పనితీరును విభాగాల వారీగా సమీక్షించారు. డీజీఎంలు, మేనేజర్లు తమ పరిధిలో వసూళ్ల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు చర్యలు చేపట్టాలని జేఎండీ ఆదేశించారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 06, 2026

# వరుస నష్టాలకు బ్రేక్.. రాణించిన సూచీలు





దేశీయ మార్కెట్ సూచీలు సోమవారం రాణించాయి. క్రూడాయిల్ ధరలు, బాండ్ రాబడులు పెరగడం వంటి కారణాలతో గడిచిన నాలుగు ట్రేడింగ్ సెషన్లలో వరుస నష్టాలు చవిచూసిన సూచీలు.. నేడు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు కాస్త చల్లారడం, ఫెడ్ వడ్డీ రేట్ల పెంపుపై అంచనాలు కాస్త తగ్గుముఖం పట్టడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. సెన్సెక్స్ ఉదయం 72,340.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 71,909.70) లాభాల్లో ప్రారంభమైంది. రోజులో చాలా వరకు లాభాల్లోనే కదలాడిన సూచీ ఓ దశలో 700 పాయింట్లకు పైగా ఎగబాకింది. చివరికి 472.77 పాయింట్లు లాభపడి 72,382.47 వద్ద ముగిసింది. నిఫ్టీ 133.80 పాయింట్లు పెరిగి 22,555.75 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 96.29గా ఉంది.

సెన్సెక్స్ -30లో ఐటీసీ, ఎటర్నల్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హెచ్‌సీఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్ షేర్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 102.43 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,157.47 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌కు పీటముడి: నిర్మలా సీతారామన్





భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఇంకా ఖరారు కాలేదు. ఇరు పక్షాల మధ్య పలు దఫాలుగా చర్చలు జరిగినా అవి కొలిక్కి రాలేదు. ఈ పరిణామాల వేళ.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వాణిజ్య చర్చలు ఇక స్తంభించిపోయినట్లుగా కన్పిస్తున్నాయని అన్నారు. ఈ డీల్ తో ఇరుదేశాలు మరిన్ని రాయితీలు పొందడం దాదాపు అసాధ్యంలాగే ఉందన్నారు. దిల్లీలో జరిగిన ఓ బిజినెస్ లీడర్స్ సదస్సులో పాల్గొన్న నిర్మలా సీతారామన్.. ఈ అంశాన్ని ప్రస్తావించారు.

"ట్రేడ్ డీల్ కోసం ఇంకా సంప్రదింపులు జరుగుతున్నప్పటికీ.. ఇరుపక్షాల మధ్య పీటముడి పడినట్లుగా అనిపిస్తోంది. చర్చల పురోగతి నిలిచిపోయే స్థితికి పరిస్థితులు చేరుకున్నట్లుగా ఉన్నాయి. ఇక, ఈ దశ దాటి.. పరస్పరం రాయితీలు ఇవ్వడం, తీసుకోవడం చాలా కష్టమైన పని. అయితే, ఇరుపక్షాలూ అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలిస్తే.. చర్చలు ముందుకెళ్లేందుకు ఆస్కారం ఉండొచ్చని భావిస్తున్నా" అని నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

అమెరికాకు ఆయుధంలా టారిఫ్‌లు..

భారత్‌తో వాణిజ్య లోటును పూడ్చుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని ఆర్థిక మంత్రి ఈ సందర్భంగా అన్నారు. అయితే, దాన్ని సంప్రదాయ చర్చలతో పరిష్కరించుకోకుండా.. టారిఫ్‌లను ఆయుధంలా వాడుకుంటోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ఆరంభంలో జరిగిన భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందాన్ని ఆమె ప్రస్తావించారు. అది ఒక విజయవంతమైన డీల్ అని అన్నారు. దాని వల్ల భారత్‌లోని సూక్ష్మ, చిన్న మధ్యతరగతి పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

మార్కెట్లపై ప్రభావం..

భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలతో భారత స్టాక్ మార్కెట్లు ఊగిసలాడాయి. సెన్సెక్స్ ఇంట్రాడే గరిష్ఠ స్థాయి నుంచి ఒక్కసారి 450 పాయింట్లకు పైగా పతనమైంది. ప్రస్తుతం 11.30 గంటల సమయంలో సెన్సెక్స్ 323 పాయింట్ల లాభంతో 72,232 వద్ద, నిఫ్టీ 86 పాయింట్లు పెరిగి 22,507 వద్ద కొనసాగుతున్నాయి. ఈ ఉదయం ఆరంభంలో సెన్సెక్స్ ఒక దశలో 750 పాయింట్లకు పైగా లాభంతో ట్రేడ్ అయ్యింది.

## ఈ మూడు అంశాలు దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకం: టాటా సన్స్ ఛైర్మన్

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ (చీ జష్ట్రుఅనఝీంవఝుఝీఅ) అన్నారు. దీర్ఘకాలిక స్థిరమైన వృద్ధికి ఇంధనం భద్రత, తయారీ రంగంలో ఉద్యోగాలు, మానవ వనరులపై పెట్టుబడులే అత్యంత కీలకమని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

'వికసిత్ భారత్ -2047 విజన్ దేశంలోని పలు రంగాలకు విస్తరించింది. ఆయా రంగాల్లో స్థిరమైన అభివృద్ధికి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు అవసరం. సకాలంలో ఇంధన లభ్యత, తయారీ రంగంలో ఉద్యోగాల సృష్టి, ప్రజలకు అవసరమైన వనరుల్లో పెట్టుబడులు.. ఈ మూడు దేశ ఆర్థిక రంగానికి కీలకం. ఏడేళ్లుగా భారత ఆర్థిక వ్యవస్థ మరింతగా పుంజుకుంటోంది. వృద్ధి అంచనాలను అధిగమిస్తోంది. స్థిరమైన వృద్ధికి డొమెస్టిక్ డిమాండ్ బలంగా ఉండడం, సేవా రంగాల్లో ఎగుమతులు పెరగడం, ప్రభుత్వాల నుంచి అనుకూలమైన విధానాలు.. ఇవన్నీ కారణమే" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఆటోమొబైల్ రంగంతో పాటు క్రెడిట్, విద్యుత్, సిమెంట్ రంగాలు కూడా ఆర్థిక నిర్మాణంలో కీలకంగా మారయన్నారు.

తయారీ రంగంలో నాణ్యతతో పాటు ఆవిష్కరణలు, ఉత్పాదకతపైనా దృష్టి సారించాల్సిన అవసరముందని చంద్రశేఖరన్ అభిప్రాయపడ్డారు. దీంతో పెద్ద కంపెనీలే కాకుండా మధ్యతరహా పరిశ్రమలు సైతం పుంజుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు, టాటా గ్రూపులో వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. టాటా సన్స్ ఛైర్మన్‌గా మరో ఐదేళ్ల పాటు చంద్రశేఖరన్ కొనసాగాలని టాటా సన్స్ బోర్డ్ ఆమోదం తెలపగా.. ఆ నియామకం చెల్లుబాటు కాదని టాటా ట్రస్ట్స్ వాదిస్తోంది.

# ఏఐ ప్రయాణించే మార్గం సరైనది కాదు: ఓపెన్ ఏఐ సేఫ్టీ సిస్టమ్ అధిపతి రాజీనామా

వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఏఐ (ూ×) సాంకేతికతను నియంత్రించకుండా వదిలేస్తే.. అది మానవాళి మనుగడకే ముప్పుగా పరిణమిస్తుందని పలువురు టెక్ అధినేతలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఐ అభివృద్ధికి కృషి చేసిన పలువురు కీలక సంస్థల నిపుణులు పదవుల నుంచి వైదొలుగుతున్నారు. ఈ జాబితాలో తాజాగా ఓపెన్ ఏఐసేఫ్టీ సిస్టమ్ అధిపతి డేవిడ్ రాబిన్సన్ చేరారు. ప్రస్తుతం ఏఐ ప్రయాణిస్తోన్న మార్గం సరైనది కాదని ఆరోపిస్తూ తన పదవికి రాజీనామా చేశారు.

"ప్రస్తుతం ఏఐ ప్రయాణిస్తోన్న మార్గం ఆమోదయోగ్యం కాదని భావించిన OpenAI లోని మాజీ సహోద్యోగులు, పరిశ్రమలోని ఇతర అధికారుల వరుసలో ఇప్పుడు నేను కూడా చేరుతున్నాను. ఏఐ (ూ×) భవిష్యత్తు.. దానిని నిర్మించే కంపెనీలపై ఆధారపడి ఉంది. ఆ విషయంలో కంపెనీలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ప్రమాదకరమైన టెక్నాలజీని ఎలా ఎదుర్కోవాలనే వివేకం వాటికి ఉండట్లేదు. ఇందు కోసం కొంత వినయం అవసరం. అయితే.. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లే వ్యక్తులకు సహజంగా వివేకం ఉండదు. ఏఐ భద్రత పట్ల మరింత లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.

సమస్యలు వచ్చిన తర్వాత రక్షణ చర్యలను మెరుగుపరచడానికి ప్రయత్నాలు చేపట్టడం సరైన చర్య కాదు. ఇటీవల పలు ఏఐ ఏజెంట్లు అదుపు తప్పి ప్రవర్తించాయి. 'హగ్గింగ్ సేఫ్' డేటాను హ్యాక్ చేసిన సమయంలో ఓపెన్ ఏఐ పొరపాటున ఏఐ ఏజెంట్ల సమూహాన్ని బయటకు వదిలింది. దీంతో శిక్షణలో ఉన్న మోడల్ ఇంటర్నెట్ యాక్సెస్ పరిమితులను దాటింది. కాబట్టి మానవుల కంటే ఎక్కువ సామర్థ్యం గల వ్యవస్థలను నిర్మించడానికి ఇది సరైన సమయం కాదు. ఏఐలో విపరీతమైన పురోగతి వల్ల భవిష్యత్తులో తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది" అని డేవిడ్ రాబిన్సన్ పేర్కొన్నారు. 2023లో ఓపెన్ ఏఐ (ూజూవఱూ×)లో చేరిన డేవిడ్ మొదట పాలసీ ప్లానింగ్ హెడ్‌గా.. ఆ తర్వాత దాని సేఫ్టీ సిస్టమ్స్ బృందంలో కీలక అధికారిగా ఎదిగారు.



RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 06, 2026

# ఈ అలవాట్లు దంతాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయట!

**‘నోటి శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం’ అంటున్నారు వైద్యులు. మరి, ఇది సాధ్యం కావాలంటే దంతాలు, చిగుళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అయితే ఈ క్రమంలో మనం పాటించే కొన్ని అలవాట్లు దంతాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటున్నారు నిపుణులు. మరి, అవేమిటో తెలుసుకుందాం రండి..**



### ఒక్క నిమిషం సరిపోదట!

మరీ ఎక్కువసేపు బ్రష్ చేయకూడదన్న విషయం తెలిసిందే! అలాగని మరీ తక్కువ సమయం కూడా బ్రషింగ్‌కి సరిపోదంటున్నారు నిపుణులు. కనీసం రెండు నిమిషాలైనా దీనికి కేటాయించి.. ఈ వ్యవధిలో దంతాలు, చిగుళ్లు, పళ్ల వెనక భాగాన్ని శుభ్రం చేసుకోవడం తప్పనిసరి అంటున్నారు. అలాగే ఈ క్రమంలో డెంటల్ ఫ్లాస్ ప్రక్రియను పాటించడం మర్చిపోకూడదు. దీనివల్ల పళ్ల మధ్యలో ఇరుక్కున్న పదార్థాల అవశేషాలు తొలగిపోయి పాచి పేరుకుపోకుండా జాగ్రత్తపడచ్చు అంటున్నారు నిపుణులు.

### నాలుక సంగతేంటి?

కొంతమంది బ్రషింగ్ బాగానే చేస్తారు.. కానీ నాలుక సంగతి మర్చిపోతుంటారు.. ఏదో అలా పైపైన శుభ్రం చేసుకుంటుంటారు. అయితే నాలుకను సరిగ్గా శుభ్రం చేసుకోవడం కూడా బ్రషింగ్‌లో ఓ ముఖ్య భాగం అంటున్నారు నిపుణులు. లేదంటే దానిపై బ్యాక్టీరియా పేరుకుపోయి నోటి దుర్వాసనకు కారణమవుతుందని చెబుతున్నారు.

### చల్లటి పదార్థాలు వద్దు!

కొంతమందికి చల్లటి పదార్థాలు నోట్లో వేసుకోగానే పళ్లు జివ్వుమంటాయి.. మరికొందరికి ఏమీ అనిపించదు. కానీ ఈ అలవాటు దంత ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందంటున్నారు నిపుణులు. దీనివల్ల దంతాలపై ఉన్న ఎనామిల్‌పై కనిపించని పగుళ్లు ఏర్పడి.. క్రమంగా అది దంతాల డ్యామేజ్‌కి కారణమవుతుందంటున్నారు. కాబట్టి మరీ చల్లటి పదార్థాలు తీసుకోకపోవడమే మంచిదని చెబుతున్నారు.

### విరామం లేకుండా..!

కొంతమందికి చిరుతిండ్లు అధికంగా తినే అలవాటుంటుంది. ఈ క్రమంలో ఎప్పుడు చూసినా ఏదో ఒకటి నములుతూనే ఉంటారు. ఇలా విరామం లేకుండా తినడం వల్ల ఆయా పదార్థాల్లోని ఆమ్లత్వాన్ని నోట్లోని లాలాజలం తటస్థీకరించలేకపోతుందట! దీనివల్ల దంతక్షయం వచ్చే ప్రమాదం ఉంటుందంటున్నారు నిపుణులు. కాబట్టి గ్యాప్ లేకుండా తినే అలవాటును మానుకోమంటున్నారు. అలాగే దంతాల ఆరోగ్యాన్ని పెంచే ఆహారం తీసుకోమని సలహా ఇస్తున్నారు. ఇందులోనూ ముఖ్యంగా ఫైబర్ అధికంగా ఉండే పండ్లు, కాయగూరలు, పాలు-పాల పదార్థాలు, ప్రొటీన్లు ఎక్కువగా ఉండే పదార్థాలు.. వంటివి రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ముఖ్యమంటున్నారు.

### ఆ వెంటనే బ్రష్ చేస్తున్నారా?

ఆమ్ల గుణాలతో కూడిన కొన్ని రకాల పండ్లు, పానీయాలు, వంటకాలు.. మొదలైన వాటిని (నిమ్మ, ద్రాక్ష, కమలా.. మొదలైనవి) తీసుకున్న వెంటనే బ్రష్ చేస్తుంటారు కొందరు. దీనివల్ల పళ్లపై ఉన్న ఎనామిల్ తొలగిపోతుందంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఆమ్లత్వం ఎనామిల్‌ని బలహీనపరుస్తుందట! కాబట్టి ఈ పదార్థాలు తిన్న వెంటనే కాకుండా.. ఓ అరగంట ఆగి బ్రష్ చేసుకోవడం మంచిదని చెబుతున్నారు. అలాగే పళ్లు తోముకునేటప్పుడు కూడా బలంగా కాకుండా.. నెమ్మదిగా, మృదువైన బ్రిజిల్స్ ఉన్న బ్రష్‌ని ఉపయోగించడం మేలంటున్నారు.

ఈ అలవాట్లు పాటించడంతో పాటు దంతాలు, చిగుళ్లు, నోటి ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలేవైనా ఎదురైతే మాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్‌ని సంప్రదించడం తప్పనిసరి అని గుర్తుంచుకోవాలి. తద్వారా సమస్య తీవ్రం కాకముందే నయం చేసుకోవచ్చు అని సూచిస్తున్నారు.





## మొండితనం కాదు... నిద్రలేమి!

నాలుగేళ్ల అన్విత సాయంత్రమైతే చాలు..చిన్న చిన్న విషయాలకే బాగా విసిగిస్తుంది. బొమ్మలను విసిరేస్తుంది.

రెండో తరగతి చదివే రిత్విక్ స్కూలుకి వెళ్లడానికే కాదు... తిరిగొచ్చాక కూడా ఊరికే అరుస్తాడు.

వీళ్లిద్దరి తల్లిదండ్రులూ మొదట తమ పిల్లలది మొండితనమే అనుకున్నారు. నిపుణుల దగ్గరకు తీసుకెళ్తే నిశితంగా గమనించి వాళ్లకి తగినంత నిద్ర లేదన్నారు. అది మొదలు కనీసం 10 గంటలు పడుకునేలా జాగ్రత్తలు తీసుకోవడం ఆరంభించారు. ఇప్పుడు మార్పు కనిపిస్తోంది.

చిన్నారులు తమకు నిద్ర సరిపోవడం లేదని స్పష్టంగా చెప్పలేరు. కానీ వాళ్లు నడుచుకునే తీరు ద్వారా ఆ విషయాన్ని మనం గుర్తించవచ్చు.

చిన్న విషయాలకే ఓపిక కోల్పోవడం, విపరీతమైన కోపం.

అలసటతో నిద్రపోవడానికి బదులు హైపర్ యాక్టివ్‌గా మారడం.

ఉదయం లేవడానికి కష్టపడటం, లేచాక చాలా సమయం బద్ధకంగా ఉండటం.

ఆటలు, చదువు... దేనిమీదా దృష్టి సారించలేకపోవడం..

రోగనిరోధక శక్తి తగ్గి, తరచూ జలుబు, జ్వరం, ఇతర ఇన్ఫెక్షన్ల బారిన పడటం... వంటివి చాలానే ఉన్నాయి.

హాయిగా నిద్రపోవాలంటే...

నిద్రకు నిర్దిష్ట సమయాన్ని కేటాయించండి. పడు కునే ముందు గోరువెచ్చని నీటితో స్నానం చేయించండి. వేడి పాలు తాగించడం, కథలు చెప్పడం వంటి పనుల ద్వారా చిన్నారులను నిద్రకు సిద్ధం చేయవచ్చు.

నిద్రపోవడానికి కనీసం గంట ముందు టీవీ, మొబైల్, ట్యాబ్ వంటివి వాడనివ్వొద్దు. తెర వెలుగు మెదడును మేల్కొల్పి ఉంచుతుంది.

పడుకునే గది ప్రశాంతంగా, చీకటిగా ఉండేలా చూసుకోండి.

పిల్లలు నిద్రపోనప్పుడు కోప్పడకుండా, వారి పక్కన పడుకుని ఓదార్పునివ్వడం, తల నిమురుతూ కథలు చెప్పడం, పాటలు పాడటం వంటివి చేయండి. ఇవన్నీ వాళ్లకి అభద్రతను దూరం చేస్తాయి. సులువుగా నిద్రపోతారు.

పిల్లల వయసును బట్టి నిద్ర అవసరాలు మారుతాయి కనీసం 10-12 గంటల పాటు హాయిగా నిద్రపోయేలా చూడండి. ఆటపాటల్లో చురుగ్గా, ఆరోగ్యంగా ఉండగలుగుతారు.

## ఉమ్మడి ఆరోగ్యం.. ఈతరం అమ్మాయిలు ఎంచుకుంటున్న మార్గం

ఇప్పుడు చాలామంది అమ్మాయిలు ఇంటి నుంచి పనిచేయటానికే మొగ్గు చూపిస్తున్నారు. వ్యాయామం చేయటానికీ ఇంట్లోనే పరికరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. షాపింగ్ అంటే... అదీ ఆన్‌లైన్లోనే. దాంతో అడుగు బయటపెట్టే అవకాశమే లేకుండా పోతోంది. దొరికిన కాస్త విరామ సమయమూ ఫోన్‌లోనే గడిపేస్తున్నారు. ఫలితం... తెలియని అలసట. మరేదో కోల్పోతున్నామన్న బాధ. వీటన్నింటి నుంచి బయటపడటానికి ఈతరం అమ్మాయిలు ఎంచుకుంటున్న మార్గం ఏంటో తెలుసా? సోషల్ ఫిట్‌నెస్..! దీనిలో శారీరక శ్రమతోపాటు సామాజిక బంధాలు కూడా ముఖ్యం. ఒంటరిగా ఇంట్లో ఉంటూ, అయిష్టంగా వ్యాయామాలు పూర్తిచేసేకన్నా నలుగురితో కలిసి శరీరానికి శ్రమ కలిగించే పనులు చేయడం మేలనుకుంటున్నారు. దీనివల్ల మానసిక భద్రత అందుతుంది. అందుకే... బృందంగా ఆడే పికిల్‌బాల్, పాడెల్ వంటి క్రీడల్ని ఎంచుకుంటున్నారట. అనేక గర్ల్ వాక్ కమ్యూనిటీలు, వారాంతపు గ్రూప్ హైకింగ్‌లు, రన్ టు బ్రంచ్ క్లబ్‌లు కూడా ఈ ఆలోచన నుంచి వచ్చినవే. వీటి ఉద్దేశం వేగంగా నడవటమో, ఇంకేదో కాదు. ఒకరికొకరు మాట్లాడుకోవటం. నడక తరవాత కాసేపు హాయిగా టీనో, కాఫీనో తాగటం. పరిచయాలు పెంచుకోవటం. కొత్త స్నేహితులను ఏర్పరచుకోవటం. ఇలా చేయటం వల్ల మనలో ఎండార్ఫిన్లు విడుదలవుతాయట. సంతోషంగా ఉంటాం. ఆరోగ్యం, ఆనందం రెండూ సొంతమవుతాయి. మంచి అనుభవాలుగా ఎప్పుడూ మనతో ఉండిపోతాయి. నచ్చిందా మరి... మీరూ ప్రయత్నించండి.



## ఇలాంటప్పుడు కావాలో బ్రేక్!

నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే దాకా ఎన్నో పనులతో సతమతమవుతాం.. ఇటు ఇంటి పనులు, అటు ఆఫీస్ బాధ్యతలతో అలుపు లేకుండా పనిచేస్తాం.. మరి, ఎప్పుడూ ఇలా చేయడం వీలవుతుందా? అంటే.. కానే కాదు. ఎందుకంటే నిరంతరాయంగా ఇలా పనిచేయడం వల్ల ఒకానొక దశలో తీవ్రమైన ఒత్తిడికి లోనవుతుంటాం. ‘ఇక నా వల్ల కాదు’ అన్న ఆలోచనలూ వస్తుంటాయి. ఇదిగో ఇలాంటి సమయంలోనే విరామం అవసరం అంటున్నారు నిపుణులు. కొన్ని లక్షణాల ద్వారా ఈ సంకేతాల్ని శరీరం బహిర్గతం చేస్తుందట! అవేంటో తెలుసుకొని జాగ్రత్తపడితే శరీరాన్ని తిరిగి రీఛార్జ్ చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.

### ఇట్స్ బ్రేక్ టైమ్!

శరీరం, మనసు అలసిపోయాయనడానికి తొలి సంకేతం తలనొప్పి. అయితే కొంతమంది మాత్రలతో నొప్పి తగ్గించుకోవాలనుకుంటారు. కానీ ఇది తాత్కాలికమే. మాత్ర ప్రభావం తగ్గాక మళ్లీ పరిస్థితి మొదటికొస్తుంది. ఇలా పదే పదే తలనొప్పి వేధిస్తున్నట్లయితే



పని నుంచి విరామం తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

చురుకుదనంతోనే పనిపై ఏకాగ్రత పెట్టగలుగుతాం. అది లోపిస్తే మెదడు మొద్దుబారుతుంది. ఇలాంటి సమయంలో ఏ పని చేస్తున్నామో అర్థం కాదు.. జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది. పనితీరు, ఉత్పాదకత దెబ్బతింటాయి. అందుకే ఏకాగ్రత లోపించినప్పుడు విరామం తీసుకోవడమే మేలంటున్నారు నిపుణులు.

రోజంతా పనిచేయడం వల్ల అలసట, నీరసం.. ఆవహిస్తాయి. అయితే రాత్రి పడుకున్నప్పుడు శరీరం, మనసు పునరుత్తేజితమై మరుసటి రోజుకు ఈ లక్షణాలు దూరమవుతాయి.. కానీ కొంతమందిలో రాత్రంతా నిద్ర పోయినా.. మరునాడు రోజంతా అలసటగా అనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు కొన్ని రోజులు ఆయా పనుల నుంచి విరామం తీసుకోవడం మంచిది.

ఒక్కోసారి ‘అబ్బా.. ఇవాళ ఆఫీస్‌కి వెళ్లాలా? తప్పదా? రోజంతా ఎలా పనిచేయాలి?’ అన్న అసహనం ఆవహిస్తుంది. నిజానికి మానసిక స్థితి ఇలా ఉన్నప్పుడు పని చేయలేం. అందుకే ఇలా అనిపించినప్పుడు బ్రేక్ తీసుకోవాల్సిందే అంటున్నారు నిపుణులు.

జీర్ణ వ్యవస్థ కూడా మనం అలసిపోయామన్న సంకేతాల్ని పంపిస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో తరచూ మలబద్ధకం, విరేచనాలు, కడుపునొప్పి.. వంటి అనారోగ్యాల బారిన పడుతున్నట్లయితే విరామం తీసుకోవాల్సిందేనట.

కొన్నిసార్లు నచ్చినా నచ్చకపోయినా కెరీర్‌ని కొనసాగించాల్సి రావచ్చు.. అలాగే వర్క్-లైఫ్ బ్యాలన్స్ చేసుకోలేక మరికొందరు ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటప్పుడు ఒక రకమైన అసహనం ఆవహిస్తుంది. చిన్న చిన్న విషయాలకే బాధపడిపోతుంటాం. జీవితంపై ప్రతికూల ప్రభావం చూపే ఈ పరిస్థితిని దూరం చేసుకోవాలంటే.. విరామం తప్పనిసరి అంటున్నారు నిపుణులు.

మన ఆహారపుటలవాట్లు కూడా.. మనకు బ్రేక్ అవసరమన్న విషయాన్ని తెలియజేస్తాయట. ఈ క్రమంలో తక్కువ తిన్నా, ఎక్కువ తిన్నా, అసలు తినాలనిపించకపోయినా, స్నాక్స్ వంటి అనారోగ్యకరమైన ఆహారం పైకి మనసు మళ్లినా.. సందేహించాల్సిందే అంటున్నారు నిపుణులు.

సాధారణంగా మనకు నచ్చిన పనులు చేసేటప్పుడు ఒక రకమైన ఉత్సాహం వస్తుంది. కానీ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటే మాత్రం అన్నీ పక్కన పెట్టి బ్రేక్ తీసుకోవడానికి సిద్ధపడమంటున్నారు నిపుణులు.

### రీఛార్జ్ అవ్వండి!

శారీరకంగా, మానసికంగా కనిపించే ఈ లక్షణాలన్నీ మనం చేసే పనిని, ఉత్పాదకతను దెబ్బతీయడంతో పాటు అనుబంధాల పైనా ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. అందుకే వీటి నుంచి బయటపడేదాకా విరామం తీసుకోవడం మంచిదంటున్నారు. అది రోజులా, వారాలా, నెలలా అనేది మీ లక్షణాల్ని బట్టి వైద్యులు నిర్ధరిస్తారు. ఇలా విరామం తీసుకున్న ఈ సమయాన్ని మీకు నచ్చిన అభిరుచులపై దృష్టి పెట్టేందుకు వినియోగించుకోవచ్చు.. అలాగే కెరీర్ బిజీలో పడి మీరు పక్కన పెట్టేసిన అంశాల పైనా దృష్టి పెట్టచ్చు.. నచ్చితే గార్డెనింగ్ చేయచ్చు.. ఇష్టమైన సంగీతం వినడం, వ్యాయామం, ధ్యానం, పుస్తక పఠనం, కుటుంబ సభ్యులు-స్నేహితులతో సమయం గడపడం, వెకేషన్.. ఇవన్నీ శరీరాన్ని, మనసును పునరుత్తేజితం చేసేవే. ఇలా రీఛార్జ్ అయితే వ్యక్తిగత పనుల్లో అయినా, కెరీర్‌లో అయినా కొత్త ఉత్సాహంతో దూసుకుపోవచ్చు.. ఏమంటారు?

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 06, 2026




## అలాంటి పాత్రల్లో నటించాలనుంది: కృతిసనన్

విభిన్నమైన జానర్‌లు, పాత్రలతో ప్రయోగాలు చేసిన తర్వాత.. ఒక మహిళా సూపర్ హీరో పాత్రను పోషించాలనుకుంటున్నట్లు తన మనసులోని మాటను బయటపెట్టారు బాలీవుడ్ కథానాయిక కృతిసనన్. ప్రతినాయిక ఛాయలున్న, యాక్షన్ ప్రధాన పాత్రల్లో నటించాలని కూడా కోరుకుంటున్నట్లు వెల్లడించారు. తన ఫిల్మోగ్రఫీలో వైవిధ్యమైన చిత్రాలకే చోటు ఇస్తానని పలు సందర్భాలలో చెప్పుకొచ్చే ఈమె.. భవిష్యత్తులో ఎలాంటి పాత్రలు పోషించాలనుకుంటున్నారనే దాని గురించి మాట్లాడారు.“నా సినీ ప్రయాణంలో రొమాన్స్, డ్రామా, కామెడీ.. ఇలా ఎన్నో వైవిధ్యమైన జానర్లలో కనిపించి ప్రేక్షకుల్ని అలరించా. ఇకపై మరింత సవాలుతో కూడిన పాత్రల్లోకి అడుగుపెట్టాలనుకుంటున్నా. దీంతో పాటు ఒక సూపర్ ఉమెన్ లాంటి పాత్ర చేయాలనుకుంటున్నా. ఇప్పటి వరకు ఉన్న సూపర్‌హీరోలందరూ ఎక్కువగా మగవాళ్లే. అందుకే కచ్చితంగా ఒక మహిళా సూపర్ హీరో ఉండాలని కోరుకుంటున్నా. సూపర్ హీరో జానర్‌లో నటించడమంటే నాకెంతో ఇష్టం. ఎందుకంటే నేనూ యాక్షన్ చేయాలి కదా” అని చెప్పారు కృతిసనన్.

## చిరు 'కాకా' మూవీ.. కీలక పాత్రలో బాలీవుడ్ నటుడు




అగ్ర నటుడు చిరంజీవి ప్రధాన పాత్రలో, దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న చిత్రం 'కాకా' . తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి ఓ ఆసక్తికర విషయాన్ని తెలిపారు. ఈ మూవీలో బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు వెల్లడిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు దర్శకుడు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.'వెండితెరపై కొన్ని పాత్రలు ఎప్పటికీ చెరగని ముద్ర వేస్తాయి. అలాంటి ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం ప్రముఖ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్‌ను 'కాకా' చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో ఆయన అత్యంత కీలకమైన పాత్రలో నటించనున్నారు” అని ఆయన రాసుకొచ్చారు. ?ఈ హై-వోల్టేజ్ ఎంటర్‌టైనర్‌కు ఆయన రాక మరింత బలాన్ని చేకూరుస్తుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేశారు. ఇక, ఈ సినిమా 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో చిరు 'కదిరి కాళిదాస్'గా కనిపించనున్న విషయం తెలిసిందే.

## నా జీవితంలో ఒక ప్రేమకథ ఉంది...కానీ బ్రేకప్ అయింది..



తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కుమారుడు, 'సిగ్మా' చిత్ర దర్శకుడు జాసన్ సంజయ్ తన వ్యక్తిగత జీవితం గురించి తొలిసారి స్పందించారు. తన జీవితంలో ఒకే ఒక్క లవ్‌స్టోరీ ఉందని, అది కూడా మ్యూచువల్ బ్రేకప్‌తో ముగిసిందని ఆయన వెల్లడించారు. ఆ బ్రేకప్ తర్వాతే తాను సినిమాలపై పూర్తిగా దృష్టి పెట్టినట్లు తెలిపారు. “నా జీవితంలో ఒకే ఒక్క ప్రేమకథ ఉంది. కాలేజీ రోజుల్లో దాదాపు ఏడాదిన్నర పాటు మేం ప్రేమించుకున్నాం. నేను విదేశాల్లో చదువుకుంటున్న సమయంలో మా మధ్య దూరం పెరిగింది. ఆ తర్వాత ఇద్దరం మాట్లాడుకునే ఆ బంధానికి ముగింపు పలికాం. అదొక మ్యూచువల్ బ్రేకప్” అని జాసన్ వెల్లడించారు.బ్రేకప్ బాధ నుంచి ఎలా బయటపడ్డారని అడగ్గా.. “ఆ సమయంలో నేను యువన్ శంకర్ రాజా లవ్ సాంగ్స్ ఎక్కువగా వినేవాడిని. అప్పట్లో ఇన్‌స్టాగ్రామ్‌లో ఎలాంటి స్టోరీలు పెట్టలేదు. సోషల్ మీడియాకు దూరంగా ఉన్నా. మళ్లీ స్టోరీలు పెడితే పాత జ్ఞాపకాల్లో చిక్కుకుపోతామని భావించా. అందుకే ఇద్దరం దూరం పాటించాం. వద్దనుకున్న పనులు చేయకుండా నన్ను నేనే కంట్రోల్‌లో ఉంచుకున్నా” అని ఆయన వివరించారు. ప్రస్తుతం అంతా బాగానే ఉందని, గతాన్ని వదిలేసి జీవితంలో ముందుకు సాగిపోతున్నట్లు తెలిపారు. ఆ బ్రేకప్ తర్వాతే తాను 'సిగ్మా' సినిమా పనిలో బిజీ అయినట్లు చెప్పారు.

## డీప్‌ఫేక్ వీడియోలు... ఆ ఖాతాల వివరాలు 'మా' సేకరిస్తోంది: మంచు విష్ణు

ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన 'డీప్‌ఫేక్' ఘటనపై 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని కేవలం ఒక ఘటనగా కాకుండా.. భవిష్యత్తులో ఎదురుకానున్న ప్రమాదాలకు ఒక హెచ్చరికగా చూడాలన్నారు. ఈ సందర్భంగా సినిమాల విడుదలకు ముందు ఉద్దేశపూర్వకంగా నెగెటివ్ ప్రచారం చేసే వారి గురించి కూడా ఆయన మాట్లాడారు.డీప్‌ఫేక్ వీడియోలపై రామ్ పోతినేని చెప్పిన మాటలను విష్ణు ప్రస్తావించారు. ఆన్‌లైన్ ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయాలన్న రామ్ మాటలపై చర్చ జరగాలన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను ఎప్పటికీ గౌరవించాల్సిందేనని.. కానీ, అదే అదునుగా తీసుకొని అజ్ఞాతంగా ఉంటూ ఇతరులను వేధించడానికి ఎవరికీ హక్కులేదన్నారు. ఒక వీడియోను తొలగించడం లేదా ఫిర్యాదు చేయడం ద్వారా సమస్య పూర్తిగా పరిష్కారం కాదని పేర్కొన్నారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌తో పాటు పరిశ్రమలోని అన్ని వర్గాలు కలిసి.. ఏఐ



డీప్‌ఫేక్‌లు, ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్‌లో సినిమాలను దెబ్బతీసే ప్రయత్నాలను ఎదుర్కోవాలని.. దీని కోసం శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.“కొంతకాలంగా సినిమాలు, నటులు, దర్శకులను లక్ష్యంగా చేసుకుని పరిశ్రమలోనే కొందరు నెగెటివిటీని సృష్టిస్తున్నారు. సినిమా జయాపజయాలు ప్రేక్షకుల నిర్ణయంపై ఆధారపడి ఉండాలి. విమర్శలు, రివ్యూలు, ట్రోలింగ్.. ఇవన్నీ సినిమా ప్రపంచంలో సహజమే. కానీ, ప్రేక్షకులు సినిమా చూడకముందే.. దాన్ని దెబ్బతీయాలని చూడడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు” అని విష్ణు వ్యాఖ్యానించారు. 'ది ప్యారడైజ్' చిత్ర బృందం కూడా విడుదలకు ముందే ఇలాంటి వాటి నుంచి రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. ఒక సినిమా విజయం లేదా వైఫల్యం.. మొత్తం టాలీవుడ్ పరిశ్రమను నిర్వచించదన్నారు. పరిశ్రమ అందరిదనీ.. ఎంతమంది వచ్చినా.. ఇక్కడ ఎవరి స్థానం వారికి పదిలంగా ఉంటుందని చెప్పారు.మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాను ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంటున్నట్లు విష్ణు తెలిపారు. నటుల ఫొటోలను దుర్వినియోగం చేస్తూ వారిపై అసభ్యకరమైన కంటెంట్ చేసే వారిని, ప్రజలను తప్పుదోవ పట్టించే ఖాతాల వివరాలను 'మా' (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) సేకరిస్తోందని వెల్లడించారు. “ప్రతి శుక్రవారం మనం పోటీ పడొచ్చు. కానీ మిగిలిన వారమంతా ఒకరినొకరు నాశనం చేసుకునేందుకు ప్రయత్నించకూడదు. సినిమాను గెలవనివ్వండి” అని విష్ణు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# డీప్‌ఫేక్, ఆన్‌లైన్ వేధింపులకు అడ్డుకట్ట వేసేందుకు పరిశ్రమవ్యాప్తంగా వ్యవస్థ అవసరం: విష్ణు మంచు

**జన తెలంగాణ సినిమా**

తెలుగు చిత్ర పరిశ్రమలో ఇటీవల కలకలం రేపిన కృత్రిమ మేధస్సు ద్వారా రూపొందించిన నకిలీ వీడియోల వ్యవహారంపై డైనమిక్ స్టార్, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచు తీవ్రంగా స్పందించారు.

ఎన్టీఆర్, జాన్వీ కపూర్ నటించిన 'చుట్టమల్లె' పాటను కృత్రిమ మేధస్సుతో మార్ఫింగ్ చేసి దుర్వినియోగం చేసిన ఘటనను కేవలం ఒక సంఘటనగా చూడకూడదని, అదుపులేని డిజిటల్ దుర్వినియోగం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే ప్రమాదాలకు ఇది హెచ్చరిక అని అన్నారు.రామ్ పోతినేని చేసిన ట్వీట్, “వాళ్లకు ముఖాలు లేవు.. అందుకే భయం లేదు” అనే వ్యాఖ్యను ప్రస్తావించిన విష్ణు మంచు, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తుల గుర్తింపులకు ఆధార్ అనుసంధానంతో జవాబుదారీతనం తీసుకురావాలనే ప్రతిపాదనను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు.భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడాల్సిందేనని, అయితే అనామకత్వం పేరుతో ఇతరులను వేధించడం, పరువు తీయడం, అసభ్యకరంగా దాడి చేయడం లేదా ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకోవడం జరగకూడదని స్పష్టం చేశారు.డీప్‌ఫేక్‌లకే పరిమితం కాకుండా సినిమాలు, నటీనటులు, దర్శకులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న వ్యవస్థీకృత ప్రతికూల ప్రచారంపైనా విష్ణు మంచు ఆందోళన వ్యక్తం చేశారు.విమర్శలు, సమీక్షలు, ట్రోలింగ్, భిన్నాభిప్రాయాలు సినీ ప్రపంచంలో సహజమేనని, అయితే ప్రేక్షకులు సినిమా చూసే అవకాశం రాకముందే దాన్ని దెబ్బతీసేలా సమన్వయంతో ప్రతికూల ప్రచారం చేయడాన్ని మాత్రం అంగీకరించలేమని అన్నారు.సందీప్ కిషన్ తనపై, తన సినిమాపై జరుగుతున్న లక్ష్యిత ప్రతికూల ప్రచారం గురించి చేసిన



వ్యాఖ్యలను, అలాగే 'ది ప్యారడైజ్' సినిమా విడుదలకు ముందు పరువు నష్టం కలిగించే కంటెంట్ నుంచి రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.“ప్రతి సినిమా వెనుక ఎన్నో ఏళ్ల కష్టం, వందల కుటుంబాల జీవితం, భారీగా డబ్బు పెట్టుబడి పెట్టే నిర్మాతలు ఉంటారు.” అని విష్ణు మంచు పేర్కొన్నారు.సినిమాపై అభిప్రాయం ఏర్పరుచుకునే ముందు ప్రతి ఒక్కరూ దాన్ని చూడాలని, సినిమా నచ్చినా, నచ్చకపోయినా, విమర్శించినా ప్రేక్షకులకు పూర్తి స్వేచ్ఛ ఉండాలని అన్నారు. అయితే ముందుగా సినిమా ప్రేక్షకుల ముందుకు రావడానికి అవకాశం ఇవ్వాలని స్పష్టం చేస్తూ “ముందుగా సినిమా విడుదల కానివ్వండి” అని పిలుపునిచ్చారు.ఇండస్ట్రీలోనే అభిమాన సంఘాలు ఒకరినొకరు లక్ష్యంగా చేసుకోవడం, తటస్థంగా ఉన్నట్లు చెప్పుకునే అనామక సామాజిక మాధ్యమ ఖాతాలు, నటీనటుల ఫొటోలను ప్రొఫైల్ చిత్రాలుగా ఉపయోగించుకుని వారు సమర్థించని చర్యలకు పాల్పడుతున్న ఖాతాలపైనా విష్ణు మంచు ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి చర్యల వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించిన ఆయన, ఒక తెలుగు సినిమా విఫలమైతే మరో సినిమా విజయవంతం కాదని అన్నారు.“అందరికీ సరిపడేంత పెద్ద కేక్ ఉంది.. ప్రతి ఒక్కరికీ అందులో ఒక ముక్క దక్కుతుంది.” అని పేర్కొన్నారు.మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, పదేపదే లక్ష్యిత వేధింపులు, దుష్ప్రచారాలకు పాల్పడుతున్న సామాజిక మాధ్యమ ఖాతాలు, వాటి వెనుక ఉన్న నెట్‌వర్క్‌లకు సంబంధించిన సమాచారాన్ని సంఘం సేకరిస్తోందని విష్ణు మంచు వెల్లడించారు.విమర్శలను అణచివేయడం తమ ఉద్దేశం కాదని, తప్పులకు జవాబుదారీతనం తీసుకురావడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.తాజా డీప్‌ఫేక్ వివాదం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించేందుకు, ఆన్‌లైన్ దుర్వినియోగంపై బాధ్యతను నిర్ధారించేందుకు పరిశ్రమవ్యాప్తంగా సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అత్యవసర అవసరాన్ని మరోసారి స్పష్టం చేసిందని విష్ణు మంచు అన్నారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775